# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.22-06-2019 శనివారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.13-06-2019. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/1- ది.25-01-2019 శుక్రవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3- విజయవాడ నగర పరిధిలో భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ విజయవాడ నగరమును కాలుష్యరహిత నగరముగా తీర్చిదిద్దుటకు పెట్రోలియం నేచురల్ గ్యాస్ మరియు కంప్రెస్డు నేచురల్ గ్యాస్ (PNG & CNG) సదుపాయములు కల్పించుటకు 4 ప్రదేశములు (1) ప్రియదర్శినీ కాలనీ, భవానీపురం, 36.00 చ.గ.లు (2) మునిసిపల్ పార్కు స్థలములో RTC కాలనీలో 36.00 చ.గ.లు (3) లబ్బీపేట నందలి వాటర్ ట్యాంక్ స్థలములో 36.00 చ.గ.లు (4) NSC Bose Nagar, కుందావారి కండ్రిక, లే-అవుట్ ప్లాట్ నెం.376 నందు 36.00 చ.గ.ల స్థలములు కేటాయించవలసినదిగా కోరినారు. అందుపై ఎ.పి. మునిసిపాలిటీస్ రెగ్యులేషన్ ఆఫ్ ఎక్స్ పెండిచర్ రూల్స్-1968 రూల్ నెం.12(2) ప్రకారం స్థలం అప్ సెట్ వాల్యూ ప్రస్తుత మార్కెట్ విలువపై 10% గా నిర్ణయించి లీజుకి ఇవ్వవచ్చును. అయితే లీజుదారైన భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయివున్నందున వారు 5% మార్కెట్ విలువపై లీజుకు ఇవ్వవలసినదిగా కోరినారు. ది.08-06-2018 తేదీ గల కమీషనరు గారి ఉత్తర్వుల నందు 5% మార్కెట్ విలువపై కౌన్సిల్ వారి అనుమతికి లోబడి కేటాయించుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

అందుపై దిగువ తెలిపిన ప్రదేశములలో స్థలములు ఈ క్రింది షరతులకు లోబడి లీజుపై కేటాయించుటకు అనుమతించడమైనది.

1. కౌన్సిల్ వారి అనుమతికి లోబడి మంజూరు చేయడమైనది. అనుమతి పొందిన ఏజన్సీ వారి ఉత్తర్వులలో తెలియపరచబడిన స్థలములకు 1) ప్రియదర్శిని కాలనీ, భవానీపురం, 36.00 చ.గ లకు గాను రూ.47,355/- 2) మునిసిపల్ పార్క్ స్థలము లో ఆర్.టి.సి. కాలనీలో 36.00 చ.గ లకు గాను రూ.1,04,181/- 3) లబ్బీపేటలో

వాటర్ ట్యాంక్ స్థలము, 36.00 చ.గ లకు గాను రూ.1,04,181/- 4) NSC బోస్ నగర్, కుందావారి కండ్రికలో 36.00 చ.గ లకు గాను రూ.21,310/-లు ముందుగా చెల్లించి అగ్రిమెంటు లోనికి ప్రవేశించవలయును.

2. తదుపరి అనుమతి విజయవాడ నగరపాలక సంస్థ వారు అప్పటి నియమ నిబంధనలకు అనుగుణముగా మంజూరు చేయబడును.
3. విజయవాడ నగరపాలక సంస్థ వారి స్థలములకు లీజుదారు ఎటువంటి నష్టము కలుగజేయరాదు.
4. విజయవాడ నగరపాలక సంస్థ వారు 30 రోజుల ముందస్తు నోటీసు ద్వారా లీజును రద్దు చేయు అధికారము కలిగియుందురు.

అందుపై విజయవాడ నగర పరిధిలో భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ వారికి PNG & CNG సదుపాయములు కల్పించుటకు పైన పేర్కొనిన నాలుగు ప్రదేశముల యందు లీజు పద్ధతిపై కేటాయించుటకుగాను కౌన్సిల్ వారి అనుమతికి లోబడి 5% మార్కెట్ విలువపై సంవత్సర కాలమునకు కేటాయించుటకు తీసుకున్న ఆఫీసు చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-119817/2018)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.314, తేది.13-08-2018 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.319, తేది.03-11-2018 నందు వాయిదా వేయడమైనది.)***

4/4- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.27 HM&FW(G1) డిపార్టుమెంటు, తేది.16-03-2018 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్న 11 మంది ఆయుర్వేదిక్ డాక్టర్లకు ప్రభుత్వం వారి ఉత్తర్వులలో కాంట్రాక్టు పద్ధతిపై నియమించిన డాక్టర్లకు నెలకు రూ.27,000/-లు చొప్పున హానరోరియం చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

కావున, ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ, వివిధ హెల్త్ సెంటర్లలో స్టాండింగ్ కమిటీ తీర్మానము నెం.467, తేది.08-02-2017 మరియు G.O.Rt.No.551, MA&UD (D2) Department, dt.01-08-2017 విషయమును కౌన్సిల్ తీర్మానము నెం.207, తేది.15-09-2017 ద్వారా నియమించబడి నెలకు రూ.18,000/-లు హానరోరియం పొందుచూ విధులు నిర్వహించుచున్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ల లో వున్న డాక్టర్ల వివరములు:

| Sl. No. | Name of the Medical Officer | OP Timings | Date of joining in VMC | Qualification | Place |
|---|---|---|---|---|---|
| 1 | Dr.V.Aruna Kumari | 8 am to 12 pm and 3 pm to 5 pm | 12-01-2007 | BAMS -1987 | Durgapuram & I/c Mutyalampadu |
| 2 | Dr.V.Murali Mohan | | 01-10-2009 | BAMS -1987 | Singh nagar |
| 3 | Dr.V.Suseela | | 20-10-2010 | BAMS -1988 | Vidyadharapuram |
| 4 | Dr.D.Razia | | 01-07-2011 | BAMS -2006 | Rajiv Nagar |
| 5 | Dr.P.Ravindra Babu | | 18-11-2012 | BAMS -1991 | Kothapeta |
| 6 | Dr.N.Dharani Kumar | | 01-07-2012 | BAMS -2000 | Hanumanpet |
| 7 | Dr.Ch.Prathima | | 16-10-2014 | BAMS -2011 | Seethannapeta |
| 8 | Dr.G.G.Manoj | | 06-12-2014 | BAMS -1987 | Rajarajeswaripeta |
| 9 | Dr.M.Satyanarayana | | 06-09-2015 | BAMS -1994 | Labbipeta |
| 10 | Dr.P.V.Bhavani Durga Prasad | | 29-02-2016 | BAMS -1987 | Ramalingeswara Nagar |
| 11 | Dr.V.Sai Neela Kumari | | 10-04-2012 | BMSH -1986 | Wynchipeta |

కావున 11 మంది కాంట్రాక్టు డాక్టర్లు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఆయుర్వేదిక్ 11 డిస్పెన్సరీస్ నందు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించుచున్న విషయమును గమనించి G.O.Ms.No.27, HM&FW (G1) డిపార్టుమెంటు, తేది.16-03-2018 ప్రకారము పై పట్టికలో తెలిపిన 11 మంది కాంట్రాక్టు డాక్టర్లకు సదరు G.O. ప్రకారము ప్రభుత్వం వారి ఉత్తర్వుల ననుసరించి నెలకు హానరోరియం రూ.18,000/-లు నుండి రూ.27,000/-లకు పెంపుదల చేయుటకుగాను సదరు విషయము స్థాయీ సంఘం గారి ముందు ఉంచగా స్థాయీ సంఘం నెం.182, తేది.17-07-2018 నందు ఈ అంశమును కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. కావున సదరు విషయముపై ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(Rc.F1-157960/2016)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.146, తేది.13-08-2018 నందు వాయిదా వేయడమైనది.)***

5/5- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్.నెం.14, తేది.29-01-2019లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 25.676% నుండి 27.248% వరకు పెంచుతూ, తేది.01-01-2018 నుండి తేది.31-03-2019 వరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమ చేయుటకుగాను మరియు తేది.01-04-2019వ నెల జీతము నుండి నగదు రూపములో పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(C1-120905/15 ; E.No.-18700)

6/6- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్. నెం.16, ఫైనాన్స్ (HR-3-పెన్షన్) డిపార్టుమెంటు, తేది.30-01-2019 నందు పింఛనుదారులకు పింఛనుపై చెల్లించు డియర్ నెస్ రిలీఫ్ ను ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ సదరు ఉత్తర్వులు రాష్ట్రములోని అన్ని నగరపాలక సంస్థలకు వర్తింప చేయుచూ ఉత్తర్వులను జారీ చేసినారు.

1. 2015 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 25.676% నుండి 27.248% వరకు పెంచుతూ,
2. 2010 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 105.288% నుండి 107.856% వరకు పెంచుతూ,
3. 2005 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 243.978% నుండి 249.63% వరకు పెంచుతూ,
4. 1999 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 242.128% నుండి 247.036% వరకు పెంచుతూ,

సదరు డియర్ నెస్ అలవెన్సు పెంపుదలను తేది.01-01-2018 నుండి తేది.31-03-2019 వరకు బకాయిలను పింఛనుదారులకు ఏప్రిల్, 2019 నెలకు సంబంధించి మే, 2019 నెలలో చెల్లించు పింఛనుతో పాటు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వులు జి.ఓ.యం.ఎస్. నెం.16, తేది.30-01-2019 నందు సూచించినట్లు డియర్ నెస్ రిలీఫ్ ను విజయవాడ నగరపాలక సంస్థలోని అందరు సర్వీసు పింఛనుదార్లకు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-135320/2015).

7/7- విజయవాడ నగరపాలక సంస్థ శివారు లోని జవహర్ ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) వారు ఆటోనగర్ లోని వివిధ వ్యాపార సంస్థల నిర్వాహకులు మరియు సిబ్బందికి నివాస సౌకర్యం కలుగజేయుట కొరకు APIIC కాలనీ లోని వారి స్థలము నందు 506 ఫ్లాట్లతో నివాస సముదాయము నిర్మించామని మరియు సదరు నివాస

సముదాయమునకు డ్రైనేజి కనెక్షన్ ఇచ్చుటకుగాను ది.06-12-2017న సదరు ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ లిమిటెడ్ వారు కోరియున్నారు.

వారి కోరిక మేర అధికారుల ఆదేశముల ననుసరించి వారికి అప్పటికి అమలులో ఉన్న డొనేషన్ ఛార్జీలు విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించుటకు మొదటి వాటర్ క్లోసెట్ నాన్-రెసిడెన్షియల్ క్రింద రూ.10,000/-లు, రెసిడెన్షియల్ క్రింద మొదటి వాటర్ క్లోసెట్ కు రూ.2,500/-లు మరియు అదనపు వాటర్ క్లోసెట్ కు రూ.1250/-లు చొప్పున మొత్తము సముదాయమునకు సంబంధించి అన్ని క్లోసెట్ లకు కలిపి రూ.20,43,100/-లుగా నిర్ణయించి డిమాండ్ రూపమున అందించగా సదరు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) వారు ది.03-10-2018న పై మొత్తమునకు చెక్కు రూపములో విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించినారు.

కానీ సదరు నివాస గృహ సముదాయము నిర్మాణము పూర్తి కానందువలన వారికి డ్రైనేజి కనెక్షన్ ను నగరపాలక సంస్థ వారిచే ఇచ్చుట జరుగలేదు. తదుపరి సదరు నిర్మాణము పూర్తి అయినందున ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) సభ్యులు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులను గృహ నిర్మాణ సముదాయమునకు డ్రైనేజి కనెక్షన్ ఇచ్చుటకు గాను సంప్రదించియున్నారు.

సదరు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) ప్రాంతము నగరపాలక సంస్థ పరిధి వెలుపల అయినందువలన వారి డ్రైనేజి కనెక్షన్ నిర్వహించుటలో నగరపాలక సంస్థకు అధిక భారము అగుచున్నందువలన సదరు డొనేషన్ ఛార్జీలను వారి యొద్ద ఈ క్రింది విధముగా వసూలు చేయుటకు గాను ప్రతిపాదించుట జరిగినది. మొదటి వాటర్ క్లోసెట్ నాన్-రెసిడెన్షియల్ క్రింద రూ.11,000/-లు, రెసిడెన్షియల్ క్రింద మొదటి వాటర్ క్లోసెట్ కు రూ.3,100/-లు మరియు అదనపు వాటర్ క్లోసెట్ కు రూ.1900/-లుగా మరియు రెసిడెన్షియల్ వాటర్ క్లోసెట్ ఒక్కింటికి రూ.52/-లు మరియు నాన్- రెసిడెన్షియల్ క్రింద రూ.80/-లు (మెయింటెనెన్స్ టాక్స్ లు) గా సదరు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) వారి వద్ద నుండి వసూలు చేయుటకుగాను నిర్ణయించడమైనది.

కావున పైన చెప్పబడిన డొనేషన్ ఛార్జీలను పై గృహ సముదాయమునకు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) వారి వద్ద నుండి వారికి డ్రైనేజి కనెక్షన్ నిమిత్తముగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE-3-02597/2018)

8/8- దరఖాస్తుదారులు M/s.శ్రీ ప్రిథ్వి ఎడిఫిసెన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున శ్రీ వెనిగళ్ళ సుభాష్ చంద్ర బోస్, తండ్రి. (లేటు) వి.శేషగిరిరావు తమ దరఖాస్తులో భావానీపురంలోని 100'-00" అడుగుల రోడ్డు, డోరు నెం.76-1-1, ఎల్.ఐ.జి. ఆర్.సి.నెం.55, ఎల్.పి.నెం.44/82, ప్లాటు నెం.3-A లోని మొత్తం 3311.20 చ.గ. లేక 2768.18 చ.మీ. స్థలమును పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్ వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారము సదరు స్థలము భవానీపురం గ్రామము లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ బోర్డు కాలనీ నందలి ఎల్.పి.నెం.44/82, ఆర్.ఎస్.నెం.55, ప్లాటు నెం.3A, ఫేస్-1 గా మొత్తము స్థలము 3311.20 చ.గ. లేక 2768 చ.మీ. ల స్థలము ప్రైవేటు స్థలముగా రికార్డుల యందు ఉన్నదనియు మరియు సదరు స్థలమునకు ఏ విధమైన ఆక్రమణ లేదని తెలియజేసినారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాను (ZDP) ప్రకారము సదరు స్థలము పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగముగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు దారి రోడ్డుగా పడమర వైపున 100'-0" అడుగుల రోడ్డు మరియు దక్షిణం వైపున 30'-0" అడుగుల రోడ్డు కలిగి వున్నవి. సదరు ఏరియా నందు వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. గతములో సదరు ఏరియా పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగముగా ఉన్నది. సదరు స్థలము సెంట్రల్ కమర్షియల్ వినియోగముగా చేయు అవకాశము కలదు.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఏ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ కమిటీ, APCRDA వారికి బదలాయించి యున్నారు.

సదరు స్థలము మాస్టరు ప్లాను ప్రకారము పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగ ప్రాంతముగా ఉన్నదనియు దానిని సెంట్రల్ కమర్షియల్ వినియోగముగా మార్పు చేయుటకు గవర్నమెంట్ మెమో నెం.31738/H1/2011-4, ది.13-7-2012 ప్రకారము మాస్టరు ప్లాను అమలు లోకి వచ్చిన 10 సంవత్సరముల లోపు భూ సేకరణ చేయలేకపోయిన యెడల తదుపరి చివరి దశగా సదరు భూమిని సెంట్రల్ కమర్షియల్ ప్రాంతముగా మార్పు చేయుటకు సిఫార్సు చేయవలసియున్నది.

కావున భవానీపురం లోని 100'-0" రోడ్డు, డోర్ నెం.76-1-1, LIG, RS.No.55, LP.No.44/82, Plot No.3A లోని మొత్తము 3,311.20 చ.గ. లేక 2,768.18 చ.మీ. స్థలమును దరఖాస్తుదారు కోరిన విధముగా పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్ వినియోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు కమీషనర్, CRDA వారికి కౌన్సిల్ తీర్మానము పంపుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-138073/2018)

9/9- విజయవాడ నగర పరిధిలో గల బందర్ రోడ్ (NTR సర్కిల్ నుండి ఆటోనగర్ టెర్మినల్) 100 అడుగుల రోడ్డు వెడల్పు చేయుటలో భాగంగా 185 నిర్మాణములు కలవు. అందులో 97 నిర్మాణములు తొలగించవలసి యున్నది. సదరు ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు స్ట్రక్చరల్ వాల్యుయేషన్ ఎస్టిమేషన్ తయారుచేయుట కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) విజయవాడ వారిని కోరగా వారి లేఖ నెం.5401/AT02/V&S/NTR Statue/2017, ది. 2-1-2019 ద్వారా ఈ క్రింది తెలిపిన 97 మంది యజమానుల యొక్క నిర్మాణాల విలువను (స్ట్రక్చరల్ వాల్యుయేషన్) మదింపు చేసి పంపియున్నారు.

| క్రమ సంఖ్య | డోర్ నెం. | యజమాని పేరు | స్ట్రక్చర్ టైపు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్& బి)వారు నిర్ణయించిన (స్ట్రక్చరల్ కంపేన్సేషన్ (రూపాయలలో) |
|---|---|---|---|---|
| 1 | 58-1-3 | I. వెంకట సుబ్బారావు, S/o. నారాయణ | RCC roof | 137206 |
| 2 | 58-1-6 | S.I. సబకీర్తి, W/o. రాజారావు | AC sheet roof | 34119 |
| 3 | 58-1-7 | G. గోపి కృష్ణ | AC sheet roof | 29154 |
| 4 | 58-1-8 | 1. T. శ్రీనివాస రావు, 2. T. శ్రీరాంమూర్తి, 3. T. రాం ప్రసాద్, S/o. T. శ్రీరాములు (లేటు) | AC sheet roof & RCC roof | 147687 |
| 5 | 58-1-15/2 | 1. T. వెంకట శివయ్య, 2. T. శ్రీనివాస రావు, S/o. T. రామారావు (లేటు) | RCC roof | 514144 |
| 6 | ... | తోట పిచ్చేశ్వరరావు | AC sheet roof & RCC roof | 340363 |
| 7 | 58-1-16 | T. రాజేంద్ర రావు & ఇతరులు, S/o. విటల్ రావు | AC sheet roof | 48133 |
| 8 | 58-1-8 | 1. T. శ్రీనివాస రావు, 2. T. శ్రీరాంమూర్తి, 3. T. రాం ప్రసాద్, S/o. T. శ్రీరాములు (లేటు) | RCC roof | 707137 |
| 9 | 58-1-18, 58-1-18/1, 58-1-18/1A | 1. ఎం. స్వరాజ్య లక్ష్మి, W/o. లింగేశ్వర రావు, 2. T. నాగేశ్వరమ్మ, W/o. కోటేశ్వర రావు, 3. N. కోటేశ్వరమ్మ, W/o. బాబు రావు | AC sheet roof & RCC roof | 261562 |
| 10 | 58-1-19 | 1. S. సాంబశివ రావు, S/o. కోటయ్య, 2. శ్రీకాంత్, S/o. వెంకటేశ్వర రావు | RCC roof | 256375 |
| 11 | 58-1-20 | A. వెంకటేశ్వర రావు | RCC roof | 188416 |
| 12 | 58-1-20/1 | V.V. రమణ రావు, S/o. బాపయ్య | Compound Wall | 12537 |
| 13 | 58-1-23/1, 58-1-23/2, 58-1-23/3 | 1. Y. విమల, W/o. సుబ్బా రావు, 2. N. స్వర్ణ లత, W/o. రమేష్, 3. P. రజని దేవి, W/o. రామారావు | AC sheet roof & RCC roof | 399638 |
| 14 | 58-1-23/4 | S. కిరణ్ కుమార్ & ఇతరులు | AC sheet roof | 16337 |
| 15 | 58-1-24/4 | Ch. కవలమ్మ, W/o. రవికుమార్ | AC sheet roof | 144724 |
| 16 | 58-1-24/4 | B. మస్తాన్ రావు, S/o. రామోజీ రావు | AC sheet roof | 33275 |
| 17 | ... | Ch. భాస్కరరావు | AC sheet roof | 154526 |
| 18 | 57-8-25 | P. పుల్లమ్మ, W/o. మాధవరావు | AC sheet roof | 26559 |

| | | | | |
|---|---|---|---|---|
| 19 | 57-8-6 | V. ఉమాదేవి, W/o. V. సత్యనారాయణ | RCC roof | 110393 |
| 20 | 57-8-7 | 1. Ch. జగన్మోహన్ రావు,<br>S/o. మాధవరావు,<br>2. Ch. రవి కుమార్,<br>S/o. జగన్మోహన్ రావు | RCC roof | 105258 |
| 21 | 57-8-8 | P. సత్యనారాయణ,<br>S/o. వెంకట రత్తయ్య | RCC roof | 126652 |
| 22 | 57-8-13 | K. శివ నాగేశ్వరరావు,<br>S/o. వెంకటేశ్వరరావు | RCC roof | 208805 |
| 23 | 58-1-3 | K. రమేష్, S/o. వెంకటేశ్వరరావు | RCC roof | 216506 |
| 24 | 58-8-15 | Ch. శ్రీనివాస బాబు, S/o. రాధాకృష్ణ | AC sheet roof | 68553 |
| 25 | 58-8-15 | Ch. భవాని, S/o. నాగబాబు | RCC roof | 77064 |
| 26 | ... | నల్లూరు అప్పారావు | RCC roof | 624581 |
| 27 | 57-8-21 | Ch. పార్థసారధి,<br>S/o. వెంకట సుబ్బారావు | RCC roof | 159567 |
| 28 | 57-8-22 | T. లోకేశ్వరరావు, S/o. వెంకటేశ్వరరావు | AC sheet roof | 148013 |
| 29 | 57-6-22/1 | K.V. బ్రహ్మేంద్ర | RCC roof | 145968 |
| 30 | 56-2-1 | Ch. కృష్ణప్రసాద్, S/o. రాంబ్రహ్మాన్ | AC sheet roof & RCC roof | 260701 |
| 31 | ... | P. హర్షవర్ధన ప్రసాద్ ,<br>S/o. P.V. రాఘవేంద్ర రావు | RCC roof | 1071411 |
| 32 | 56-3-1 | A. లక్ష్మి కాంతమ్మ,<br>W/o. సుబ్బారావు (లేటు) | RCC roof | 180506 |
| 33 | ... | Ch. జగన్మోహనరావు,<br>S/o. మాధవరావు | RCC roof | 166872 |
| 34 | ... | Ch. జగన్మోహనరావు,<br>S/o. మాధవరావు | RCC roof | 35086 |
| 35 | 56-11-1 | R. విజయ రాఘువ చౌదరి,<br>S/o. నాగేంద్రబాబు | RCC roof & Compound Wall | 591734 |
| 36 | 56-11-1 | R. విజయ రాఘువ చౌదరి,<br>S/o. నాగేంద్రబాబు | AC sheet roof | 137580 |
| 37 | 56-11-3/1 | Ch. తిరుపతిరావు,<br>S/o. వెంకటేశ్వరరావు | AC sheet roof | 19143 |
| 38 | Andhra Bank | ... | Compound Wall | 64077 |
| 39 | 56-11-9 | M. శివ సత్యనారాయణ,<br>S/o. గోపాలరావు | AC sheet roof | 58424 |
| 40 | 56-11-9/1 | K. వెంకటేశ్వర రావు, S/o. శ్రీ రాములు | RCC roof | 104133 |
| 41 | 56-11-10 | R. బ్రహ్మేంద్ర రావు, S/o. శేషయ్య | RCC roof | 101543 |
| 42 | 56-11-11 | K. సాంబశివరావు,<br>S/o. వెంకట సుబ్బయ్య | RCC roof | 608607 |

| | | | | |
|---|---|---|---|---|
| 43 | 56-11-15 | V. ప్రవీణ్ చౌదరి (మైనర్),<br>S/o. ఫణి కృష్ణ | AC sheet roof | 38116 |
| 44 | 56-11-18 | V. పద్మ బసంతి,<br>W/o. సత్యనారాయణ చౌదరి | RCC roof | 497523 |
| 45 | 58-11-20 | Ch. జగన్మోహనరావు,<br>S/o. మాధవరావు | AC sheet roof | 106833 |
| 46 | ... | లిడ్ క్యాప్ | Compound Wall | 130939 |
| 47 | ... | కొత్త బిల్డింగ్ | Compound Wall | 41789 |
| 48 | BSNL | PGET డిపార్టుమెంటు | Compound Wall | 86364 |
| 49 | ... | ... | Compound Wall | 133725 |
| 50 | SBI Building | ... | Compound Wall | 83578 |
| 51 | 66-4-28 | D. వీర రాఘవయ్య | Compound Wall | 6965 |
| 52 | 66-4-27 | Ch. నాగసీత | RCC roof | 205806 |
| 53 | 66-1-1 | 1. P. వెంకటేశ్వర రావు, S/o. రత్తయ్య<br>2. P. వెంకట లక్ష్మి, W/o. వెంకటేశ్వర రావు | AC sheet roof | 153019 |
| 54 | 68-1-8/1 | N. సత్యనారాయణ, S/o. సాంబయ్య | RCC roof | 351737 |
| 55 | 68-1-10/1 | A. సత్యనారాయణ,<br>S/o. వెంకట సుబ్బారావు | RCC roof | 244631 |
| 56 | 68-1-9 | A. నాగ వెంకట చంద్రశేకర్,<br>S/o. రామసుబ్బారావు | RCC roof | 287531 |
| 57 | ... | K. వీర ప్రకాష్ రావు | RCC roof | 154053 |
| 58 | 71-1-11 | Ch. తిరుపతయ్య, S/o. నాగయ్య | Compound Wall | 6129 |
| 59 | 71-1-11 | 1. Ch. శిరీష, W/o. అంజలి కుమార్,<br>2. T. దుర్గ భవాని, W/o. విజయ భాస్కర్ | RCC roof | 65278 |
| 60 | ... | రామలింగేశ్వరరావు,<br>K. హనుమంతరావు, K. నాగభూషణం,<br>S/o. హనుమయ్య | RCC roof & Compound Wall | 960308 |
| 61 | 71-1-3 | T. రామకృష్ణ,<br>S/o. బాలభాస్కర వర ప్రసాద్. | RCC roof | 111818 |
| 62 | 71-1-4 | T. నారాయణ, S/o. కోటయ్య | AC sheet roof | 41011 |
| 63 | 71-2-5 | Ch. సురేష్, S/o. కుమార్ రాజ | AC sheet roof | 9461 |
| 64 | ... | తోట మోహన్ దాస్ | RCC roof | 59838 |
| 65 | 71-1-7 | K. రాజ గోపాల్ | RCC roof | 119676 |
| 66 | 71-1-11 | పవన్ యాదవ్ | Temporary Structure | 79586 |
| 67 | 71-1-12 | పద్మావతి, W/o. వెంకటేశ్వర రావు | RCC roof | 84662 |
| 68 | 71-1-12 | K. పద్మావతి, W/o. గోపాల కృష్ణ | RCC roof | 39892 |
| 69 | 71-1-12 | K. సీత రాంబాబు, S/o. కృష్ణారావు | RCC roof | 131462 |
| 70 | 71-1-15 | K. రంగారావు | AC sheet roof | 111622 |

| | | | | |
|---|---|---|---|---|
| 71 | 71-1-17 | K. పూర్ణ చంద్రరావు, S/o. వెంకయ్య | RCC roof | 321076 |
| 72 | 71-1-18/1 | 1. K. లక్ష్మి, W/o. ఓంకార్,<br>K. సందీప్, S/o. ఓంకార్ | RCC roof | 202869 |
| 73 | 71-1-18 | K. కృష్ణారావు | RCC roof | 28753 |
| 74 | 72-3-2 | A. వెంకట జితేంద్ర, S/o. ఆనంద్ రామయ్య | RCC roof | 190293 |
| 75 | 72-6-5 | Ch. సూర్య కుమారి | RCC roof | 87943 |
| 76 | 73-2-1/C | P. వెంకటరావు, S/o. వెంకటరామయ్య | RCC roof | 87037 |
| 77 | 73-1-15 | N. కృష్ణ, S/o. రామస్వామి | RCC roof | 41705 |
| 78 | ... | G. రామమోహన్,<br>S/o. వెంకట మధుసూదన్ రావు | RCC roof | 573464 |
| 79 | 73-1-11 | 1. K. రంగ రావు, 2. K. సుబ్బారావు,<br>S/o. రామలింగయ్య | Compound Wall | 36217 |
| 80 | 73-1-10 | అర్జున్ భాయ్ పటేల్,<br>S/o. కేటల్ భాయ్ పటేల్ | AC sheet roof & RCC roof | 196309 |
| 81 | 73-1-9 | T. రామకృష్ణ ప్రసాద్, S/o. కోటయ్య | RCC roof | 594751 |
| 82 | 73-1-8 | T. రంగబాబు | RCC roof | 86130 |
| 83 | 73-1-7 | T. మోహనరావు, S/o. సుబ్బారావు | AC sheet roof | 60765 |
| 84 | 73-1-7 | T. మోహన్ రావు, S/o. సుబ్బారావు | RCC roof | 81597 |
| 85 | 73-1-5 | T. వెంకటేశ్వరరావు, S/o. రంగయ్య (లేటు), T. నాగవెంకట్, S/o. శ్రీనివాస సాగర్ (లేటు), T. భరత్ కుమార్, S/o. కిషోర్ (లేటు) & T. రంగబాబు, S/o. వెంకటేశ్వర రావు | AC sheet roof | 322732 |
| 86 | 73-1-4 | R. శ్రీనివాసరావు & శ్రీధర్,<br>S/o. వెంకటేశ్వర రావు | RCC roof | 172519 |
| 87 | 73-1-3 | R. బుచ్చి బాబు, S/o. రంగయ్య | AC sheet roof | 94651 |
| 88 | 73-1-1 | R. రత్తయ్య, S/o. బుచ్చయ్య | RCC roof | 153221 |
| 89 | 73-1-2 | R. వెంకటేశ్వరరావు, S/o. బుచ్చయ్య | AC sheet roof | 74117 |
| 90 | 74-1-14 | V. వెంకట కృష్ణ ప్రసాద్,<br>S/o. నాగభూషణం | RCC roof | 726814 |
| 91 | 74-1-13 | V. గాంధీ చౌదరి, S/o. ఫణి కృష్ణ &<br>V. విజయలక్ష్మి, D/o. ఫణి కృష్ణ | Temporary Structure | 61484 |
| 92 | 74-1-11 | M. సుబ్బారావు, రామచంద్రరావు,<br>రమేష్ బాబు, S/o. జానకిరామయ్య | AC sheet roof | 75955 |
| 93 | 74-1-9 | D. సత్యనారాయణ రాజు,<br>S/o. పెద సత్యనారాయణరాజు (లేటు),<br>D. రామరాజు, S/o. సత్యనారాయణ రాజు & ఇతరులు | AC sheet roof & RCC roof | 328687 |

| | | | | |
|---|---|---|---|---|
| 94 | 74-1-8 | Y. రామ శేషగిరి రావు | Compound Wall | 35660 |
| 95 | 74-1-8 | K. సత్యనారాయణ, S/o. బ్రహ్మయ్య (లేటు), K. భరత్ లక్ష్మి, విజయబాబు, శివరామ ప్రసాద్ | Compound Wall | 50704 |
| 96 | ... | ఆటోనగర్ టెర్మినల్ | Compound Wall | 86364 |
| 97 | ... | కిరణ్ | RCC roof | 6234083 |
| **మొత్తము** | | | | **24192321** |

కావున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి), విజయవాడ వారు తెలియచేసిన ప్రకారము 97 నిర్మాణములకు మొత్తము నష్ట పరిహారము ((స్ట్రక్చరల్ వాల్యుయేషన్) రూ.2,41,92,321 పైన తెలిపిన గృహ యజమానులకు చెల్లించుటకు గాను ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.జి.2 -133210/2017)

10/10- ది.03-10-2018వ తేదీన యం.యస్.ఆర్. రెసిడెన్సీ అను పేరు మీద RACHIS CONSTRUCTIONS, నున్న పంచాయితీ ఏరియా వారు మంచినీటి సరఫరా ట్యాప్ కనెక్షన్ కొరకు అర్జీ పెట్టియున్నారు. ఈ ఏరియా యన్.యస్.సి.బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డు, మునిసిపల్ కార్పోరేషన్ పరిధి ప్రక్కన ఉన్నది. ఈ ఏరియా నందు వాటర్ పైప్ లైన్లు లేనందున కొత్తగా లైన్ వేసినచో అంచనా మొత్తములో 50 శాతం కాంట్రిబ్యూషన్ చేయుటకు అంగీకరించినారు మరియు ట్యాప్ కనెక్షన్ ఛార్జీలు క్రింద రూ.1,55,000/-లు కట్టగలవారమని తెలియజేసినారు.

పైన పేర్కొన్న ఏరియా యన్.యస్.సి.బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డు, మునిసిపల్ కార్పోరేషన్ పరిధి ప్రక్కన ఉన్నది. ఈ ఏరియా నందు పైపు లైను వేయుటకు అంచనా మొత్తము రూ.6,00,000/- లలో 50% కాంట్రిబ్యూషన్ పద్ధతిపై మంజూరు తదుపరి కమీషనరు గారి ఆమోదము పొంది తక్కువ టెండరు వేసిన కాంట్రాక్టర్ కు వర్క్ ఆర్డర్ ఇచ్చియున్నారు. ఈ అంచనా పై 50% అనగా రూ.3,00,000/-లు D.D.No.SBI 454582, Dt.21-11-2018న చెల్లించియున్నారు. కావున, యన్.యస్.సి. బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మంచినీటి సరఫరా పైపు లైను వేయుటకు అగు అంచనా మొత్తము రూ.6,00,000/-లు అగుననియు అందు రూ.3,00,000/-లు చెల్లించినారని తెలియజేయుచూ కౌన్సిల్ వారి అమోదమునకు లోబడి ముందుగా తీసుకున్న చర్య ర్యాటిఫై చేయవలసినదిగా మరియు వారికి మీటరు పద్ధతిపై కుళాయి కనెక్షన్ ఇచ్చుటకు కౌన్సిల్ వారి అమోదమునకు ఉంచడమైనది.

(Rc.E11-139419/2018)

11/11- విజయవాడ నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్న వివిధ పాఠశాలలలో పనిచేయుచున్న కంటింజెంట్ సిబ్బందికి చెల్లించబడుచున్నవేతనములలో ఇ.యస్.ఐ 4.75% మరియు ఇ.పి.యఫ్ 13.00% లను వారి వేతనముల నుండి మినహాయించి అదే దామాషలో నగరపాలక సంస్థ నిధుల నుండి మంజూరు చేసి మొత్తమును సదరు విభాగములకు చెల్లించుచున్నాము.

| క్రమ సంఖ్య | పని వివరములు | సిబ్బంది సంఖ్య | వేతనము నెలకు | వేతనము నెలకు (3x4) | వి.యం.సి. షేర్ | | ఉద్యోగి జీతము నుండి మినహాయించవలసిన షేర్ | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఇ.యస్.ఐ **4.75%** | ఇ.పి.యఫ్ **13.00%** | ఇ.యస్.ఐ **1.75%** | ఇ.పి.యఫ్ **12%** | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | హైస్కూల్లో పనిచేయు కంటింజెంట్ సిబ్బంది | 9 | 8000 | 72000 | 3420 | 9360 | 1260 | 8640 | 94680 |
| | | 13 | 4000 | 52000 | 2470 | 6760 | 910 | 6240 | 68380 |
| | రోజుకు రూ.350/-లు చొప్పున పొందువారు | 2 | 10500 | 21000 | 998 | 2730 | 368 | 2520 | 27616 |
| మొత్తము | | 24 | | 145000 | 6888 | 18850 | 2538 | 17400 | 190676 |
| 2 | ఎలిమెంటరీ స్కూల్లో పనిచేయు కంటింజెంట్ సిబ్బంది | 32 | 8000 | 256000 | 12160 | 33280 | 4480 | 30720 | 336640 |
| | | 47 | 4000 | 188000 | 8930 | 24440 | 3290 | 22560 | 247220 |
| | రోజుకు రూ.350/-లు చొప్పున పొందువారు | 7 | 10500 | 73500 | 3491 | 9555 | 1286 | 8820 | 96652 |
| మొత్తము | | 86 | 22500 | 517500 | 24581 | 67275 | 9056 | 62100 | 680512 |
| **సంపూర్ణ మొత్తము (1)+(2)** | | **110** | | **662500** | **31469** | **86125** | **11594** | **79500** | **871188** |

కావున పై తెలుపబడిన విధముగా ది.01.04.2019 నుండి ది.31.03.2020 వరకు అగు మొత్తము రూ.1,04,54,256/- (అక్షరాల ఒక కోటి నాలుగు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు అంచనాలు తయారు చేసి మంజూరు కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(K4-134967/15)

12/12- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్రా / CMEY గ్రూపులలో 3274 మందికి గాను 2984 మంది వర్కర్లకు కౌన్సిల్ తీర్మానం నెం.316, తేది.13-08-2018 ప్రకారం విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు డ్వాక్వా / CMEY గ్రూపులలో 3274 మందికి గాను 2984 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి ఇంటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రైన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను అవుట్ సోర్సింగ్ వర్కర్లు గ్రూపులుగా ఏర్పాటు చేయటమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పనులకు 2984 అవుట్ సోర్సింగ్ వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

డ్వాక్వా / CMEY గ్రూపులలో పని చేయుచున్న వర్కర్లు గైరు హాజరయినచో విధులకు ఆటంకము కలుగకుండా వారి స్థానములో "వెలుగు పట్టణ మహిళా సమాఖ్య" వారి ద్వారా 361 మంది సబ్ స్టిట్యూట్ వర్కర్లను నియమించుట జరిగినది. సదరు 361 మంది సబ్ స్టిట్యూట్ వర్కర్లను కూడా 443 డ్వాక్వా / CMEY గ్రూపుల వారి కాలపరిమితి ప్రకారము పొడిగించుటకును.

డ్వాక్వా / CMEY గ్రూపుల యొక్క ఒప్పంద కాలపరిమితి కౌన్సిల్ వారి తీర్మానం నెం.316, తేది.13-08-2018 ప్రకారం ది.31-03-2019తో ముగిసినది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పాత పద్ధతి ద్వారానే అనగా 443 గ్రూపుల వారిచే సప్లై చేయబడిన 2984 మంది డ్వాక్వా / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పాత అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం ఏప్రిల్-2019 మరియు మే-2019 నెలలకు చెల్లించిన వేతనములు రూ.7,45,33,551/-లను క్రమబద్ధము చేయుటకును మరియు డ్వాక్వా / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక 10 నెలలు అనగా ది.01-06-2019 నుండి ది.31-03-2020 వరకు పారిశుద్ధ్యపు పనులు నిర్వహించుటకుగాను కొనసాగించుటకును అందులకు అగు వ్యయము 2019-2020 ఆర్ధిక సవత్సరము సాధారణ నిధులతో డ్వాక్వా / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనముల క్రింద రూ.42 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియు తెలుపుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F15-113014/2015)

**<u>శ్రీ ఎస్.నాగేంద్ర రెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:</u>**

13/13- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రకటనలు మరియు హోర్డింగుల లీజుకు సంబంధించి ప్రకాష్ ఆర్ట్ అను సంస్థ నగరపాలక సంస్థకు సకాలంలో లీజులు చెల్లించకుండా పెద్ద మొత్తంలో బకాయి పడినట్లు తెలుస్తుంది. అటువంటి బకాయి పడిన సంస్థ లీజును తక్షణమే రద్దుపరచి, నగరములో వారి హోర్డింగులను పూర్తిగా తొలగించి మరొక సంస్థకు కేటాయించుటకు చట్ట ప్రకారము తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

14/14- విజయవాడ నగరము నందు 59 డివిజన్ లు గల కార్పోరేషన్ లో మహాప్రస్థానం వ్యాన్ వెహికల్ డిపో నందు ఒక్కటి ఉంది. ఆ వ్యాన్ లో కూడా ఎక్కువగా రిపేర్లు అవ్వడం వలన నగర ప్రజలకు అందుబాటులో లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. దీనిపై నగర మేయర్ గారు, కమీషనర్ గారు పరిశీలించి మన విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు రెండు మహాప్రస్థానం వ్యాన్లను కొని ప్రజలకు అందుబాటులో ఉంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

15/15- 52వ డివిజన్ ఇందిరానగర్, పెట్రోల్ బంక్ పడమర వైపు నగరపాలక సంస్థకు చెందిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సంపునకు దక్షిణ భాగమున తూర్పున రోడ్డు కలిగి ఉన్న ఖాళీ స్థలము నిరుపయోగముగా ఉన్నది. విజయవాడ నగరమునకు చెందిన నాగ వంశపు కులస్థులు (B.C - D) చాలా వెనుకబడి ఉన్నారు. వారికి, నగవంశపు కులము వారికి సదరు స్థలమును కేటాయించిన, వారు అభివృద్ధి చేసుకుని, వారి స్వంత నిధులతో కళ్యాణ మండపము నిర్మించుకోగలమని తద్వారా తమ సంఘ అభివృద్ధితో పాటు నగర ప్రజలకు ఉపయోగముగా ఉండునని తెలియచేసినారు.

కావున ఆ స్థలమును పై తెలిపిన సంఘము వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

16/16- 42వ డివిజన్ లోని సాంబమూర్తి రోడ్డు చిట్టూరి విశ్వేశ్వరరావు పార్కు వద్ద రోడ్డుపై ప్రొద్దున 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు బస్సులు పార్కింగ్ చేసి వెళ్ళిపోవుచున్నారు. దానివలన తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులే కాక బస్సుల బయట తీవ్ర దుర్గంధంగా ఉండి శానిటేషన్ ప్రాబ్లమ్ వచ్చుచున్నది. కావున, ఆ రోడ్డు పైన ఉంచిన బస్సులు మరియు లారీలు స్టోరేజీగా ఉంచిన ఇతర సామాగ్రిని వెంటనే తీయించవలసినదిగా బస్సులను, లారీలను పెట్టకుండా డైలీ ఫైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

17/17- 42వ డివిజన్ లోని అన్ని రోడ్లపై పాడైపోయిన రిక్షాలు, ఆటోలు, కార్లు, తోపుడు బండ్లు చాలా ఉండిపోయినవి. వీటివలన శానిటేషన్ ఇబ్బందులే కాక ట్రాఫిక్ కు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున, వీటిని వెంటనే తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

18/18- దివంగత ముఖ్యమంత్రి, ప్రియతమ నేత, ఆరోగ్యశ్రీ దాత శ్రీ Y.S.రాజశేఖర రెడ్డి గారి చిత్రపటం మరియు ప్రస్తుత యువ ముఖ్యమంత్రి శ్రీ Y.S. జగన్ మోహన్ రెడ్డి గారి చిత్ర పటాలను కౌన్సిల్ హాల్ నందు యుద్ధ ప్రాతిపదికన పెట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

19/19- స్థానిక 36వ డివిజన్ లో గల దాసరి వారి వీధి లోతట్టుగా ఉండటం వలన ప్రతిసారి మోకాళ్ళ లోతు నీళ్ళు వచ్చి స్థానికులకు ఇబ్బందిగా ఉంటుంది. కావున త్వరితగతిన ఆ యొక్క రోడ్డును వేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీ శైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

20/20- మా డివిజన్ లోని NSC బోస్ నగర్ KK అపార్టుమెంటు వద్ద అన్ని ఖాళీ స్థలముల నందు 1000 KL Water Tank నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/21- విజయవాడ లోని పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద తొలగించిన YSR విగ్రహాన్ని పునఃప్రతిష్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/22- మా డివిజన్ లోని ప్రజాశక్తినగర్ లో Mee Seva క్రింద వద్ద గల పార్కును డెవలప్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పి. ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

23/23- స్థానిక 18వ డివిజన్ నందు గల 1) ఉడుముల రామారావు వీధి, 2) పంది ఏసోబు వీధి నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొత్త పైపు లైన్స్ వేసి, CC రోడ్లుగా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

24/24- 4వ డివిజన్ పరిధిలోని దేవినేనినగర్ కొండ ప్రాంతములో సగం వరకు రోడ్డు ఉన్నది. మిగతా భాగంలో రోడ్డు వేయలేదు. ఈ రోడ్డులో వందల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. వీరు నడవడానికి వీలు లేని పరిస్థితి ఉన్నది. కొన్ని సార్లు క్రింద పడిపోయినారు. ఇక్కడి ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. కావున, ఈ ప్రాంతములో రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

25/25- 4వ డివిజన్ పరిధిలోని హై స్కూల్ రోడ్డులో గల కమ్యూనిటీ హాలు నందు ఉచితముగా కుట్టు మిషన్ మరియు ఎంబ్రాయిడరీ వర్కు మెప్మా ఆధ్వర్యములో మహిళలకు కోర్సు నేర్పించినారు. వీరికి కుట్టు మిషన్లు ఉచితముగా ఇస్తామని చెప్పినారు. కానీ, ఇంతవరకు ఆ కుట్టు మిషన్లు ఇవ్వలేదు. ప్రతిరోజు మహిళలు కుట్టు మిషన్లు అడుగుచున్నారు. కావున, వీరికి కుట్టు మిషన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

26/26- 4వ డివిజన్ పరిధిలోని కుమ్మరి బజార్లో రోడ్లు పాడైపోయినాయి. కల్వర్టు మీద బిళ్ళలు విరిగిపోయినాయి. సైడు కాలువలు పూర్తిగా పాడైపోయినాయి. దీనివలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున రోడ్లు, సైడు కాలువలు త్వరితగతిన రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

27/27- 4వ డివిజన్ పరిధిలోని బెత్లెహెంనగర్ అంబేద్కర్ బొమ్మ దిగువ భాగంలో రోడ్డు పల్లంగా ఉన్నది. చిన్నపాటి వర్షానికి కూడా రోడ్డు మురికి నీరుతో నిండి పోతుంది. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనివలన దోమలు పెరిగిపోతున్నాయి. కావున, ఈ రోడ్డును ఎత్తు పెంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

28/28- 4వ డివిజన్ పరిధిలోని యారం వారి వీధిలో కళ్యాణమండపం నిర్మించినారు. ఇది SC ST సబ్ ప్లాన్ నిధులతో నిర్మాణము చేపట్టినారు. దీనికి ఎటువంటి పేరు పెట్టలేదు. ఈ కళ్యాణమండపమునకు "బాబా సాహెబ్ డా. బి.ఆర్.అంబేద్కర్" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

29/29- 4వ డివిజన్ పరిధిలోని మాచవరం, యారం వారి వీధిలో గల అంబేద్కర్ వీధి నందు రోడ్డు, మెట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. కొండ ప్రాంతము కావడంతో వృద్ధులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారు. మెట్లు పాడైపోయినాయి. నడవడానికి కూడా వీలు లేని పరస్థితి ఉంది. రాత్రి పూట ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మెట్లు సరిగా లేక పడిపోయిన పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంతములో ఎక్కువగా SC లు నివసిస్తున్నారు. కావున, త్వరితగతిన రోడ్డు మరియు మెట్లు వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

30/30- 4వ డివిజన్ పరిధిలోని కార్మికనగర్ చివర అంగన్ వాడీ స్కూల్ ఉన్నది. ఈ స్కూల్ కు అనేక మంది చిన్న పిల్లలు వచ్చి వెళుతూ ఉంటారు. ఈ బిల్డింగ్ పైన స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. చిన్న పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. కావున, కొత్త బిల్డింగ్ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

31/31- 14వ డివిజన్ లోని 10 MGD ప్లాంటు దగ్గర నుంచి STP దగ్గర ఉన్నటువంటి సంప్-కమ్-పంపింగ్ మెయిన్ వరకు UGD ట్రంక్ లైన్ (మురుగు నీటి పారుదల) త్వరగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

32/32- 14వ డివిజన్ లోని కొత్తగా నిర్మించినటువంటి రిటైనింగ్ వాలుకు ప్రక్కగా మురుగునీటి పారుదలకు, వర్షపు నీటి పారుదలకు అవకాశం లేనందువలన ఎక్కడి నీరు అక్కడ నిలిచిపోయి తీవ్ర దుర్వాసన, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుచున్నందున సత్వరం సదరు ప్రాంతమందు వర్షపు నీరు మరియు మురుగునీటి పారుదలకు డ్రయిన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

33/33- 14వ డివిజన్ లో రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయినందున గత 40 సంవత్సరములుగా శాశ్వత గృహములు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న అందలి ప్రాంతం సర్వే నెం.43లో నుంచి తొలగించి పట్టాలు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/34- 14వ డివిజన్ లోని రామలింగేశ్వరనగర్ లో ప్రస్తుతం ఉన్నటువంటి మంచినీటి రిజర్వాయర్ సామర్థ్యం చాలకపోవటం వలన డివిజన్ లో ఉన్నటువంటి సగం భాగం ప్రజలకు మంచినీరు సరఫరా చేయలేకపోవటం వలన తక్షణం రామలింగేశ్వరనగర్ లోని హిందూ స్మశాన వాటిక పడమర వైపు ఉన్న ఖాళీ స్థలంలో రిజర్వాయర్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/35- విజయవాడ నగరములోని పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా తొలగించినటువంటి Y.S.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని పునః ప్రతిష్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

36/36- సత్యనారాయణపురం ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుచున్నారు. డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ గిరి వీధి అండర్ గ్రౌండ్ లైను శాంక్షన్ అయినప్పటికీ నిర్మాణము చేపట్టలేదు. కావున తక్షణమే నిర్మాణము చేపట్టి ప్రజా సమస్యలను తీర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/37- కార్పోరేటరుకు ఇచ్చినటువంటి రూ.15,00,000/-లలో సత్యనారాయణపురం అభివృద్ధి, అందంగా కనబడుటకు వీధి స్థంభాలకు పెయింట్, చెట్లకు పెయింట్, అదేవిధంగా ప్రతి వీధికీ కూడా రోడ్డు పేరు కనిపించేలాగా బోర్డులను ఏర్పాటు చేయమని లెటర్ ఇచ్చినాను. కావున ఆ పనిని సత్వరమే పూర్తి చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

38/38- స్థానిక 36వ డివిజన్ నందు గల మూడు సంవత్సరాల క్రితం శాంక్షన్ అయినటువంటి కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో ఉండటం వలన నిర్మించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని కారణం చెబుతున్నారు. పేద, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ ప్రాంతంలో స్థానికులకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో అవసరం. కావున ఈ యొక్క కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

39/39- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట అల్లు అప్పలనారాయణ నగర్ లో కరంట్ పోల్స్ రోడ్డు చివరన లేక రాత్రి పూట వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడుతున్నారు. కంసాలీపేటలో 2 పోల్స్, పాత రాజరాజేశ్వరీపేటలో 8 పోల్స్ కావాలి. ప్రజలు రోడ్డు చివరలో కనీసం దీపాలు కూడా లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

40/40- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో ఎర్రకట్టకి "ధనేకుల వెంకటేశ్వర రావు ర్యాంపు" అని నామకరణం మొట్టమొదట కౌన్సిల్ లో ఆమోదించినారు. దయచేసి ర్యాంపు పైన గానీ క్రింద గానీ CC రోడ్డు పైన గానీ ఆర్చి నిర్మాణానికి తన సొంత ఖర్చుతో ఆర్చి నిర్మాణానికి ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

41/41- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో మహంకాళికమ్మ గుడి రోడ్డు అంతా CC రోడ్డు వేశారు. కానీ చివర కుడి ప్రక్కన రబ్బిష్ వేసి వదిలేశారు. దయచేసి రబ్బిష్ రోడ్డు దగ్గర CC రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/42- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో గత 2 కౌన్సిల్స్ లో బోరింగులు వేయమని పెట్టాను. కానీ ఇప్పటివరకు ఏమీ చేయలేదు. ఎండలు ఎక్కువగా ఉన్నందువలన మంచినీళ్ళు సరిగ్గా రావడం లేదు. ప్రజలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి పాత రాజరాజేశ్వరీపేటలో 4 రిగ్ బోరింగులు, కంసాలీపేటలో 3 రిగ్ బోరింగులు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

43/43- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో జెండా చెట్టు ఎదురు రోడ్డులో "మదీనా మజీమల్ వామ్ జీయా" రోడ్డులో ఈ CC రోడ్డు, UGD లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున, CC రోడ్డు, UGD వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

44/44- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో మెయిన్ రోడ్డులో చివర BT రోడ్డులో వృద్ధులు, వికలాంగులు నడవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. BT రోడ్డు అంతా గుంటలు గుంటలు పడిపోయినది. Dr.No.19-7/4-14/1 దయచేసి ఆ రోడ్డు కొద్దిగా భాగం వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పి. ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

45/45- స్థానిక 18వ డివిజన్ నందు గల న్యూ గిరిపురం లోని "తరిమెల నాగిరెడ్డి వీధి" యందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పాత పైపు లైను తీసి కొత్త పైపు లైను వేసి CC రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

46/46- స్థానిక 18వ డివిజన్ నందు గల ఉడ్ పేట లోని "వందనం వీధి" నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పాత పైపు లైను తీసి కొత్త పైపు లైను వేసి CC రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

47/47- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా పునరావాసం కల్పించబడిన ప్రాంతాలలో గృహ యజమానులకు ఇచ్చిన పట్టాలు వెంటనే రిజిస్ట్రేషన్ చర్యలు చేపట్టి త్వరగా పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని మరియు కొండ ప్రాంత ప్రజలకిచ్చిన పట్టాలు కూడా రిజిస్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

48/48- "కృష్ణా నదీ తీర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు" గా యాత్రికులకు పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయుటకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలోని స్థలంలో AP రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బహుళ అంతస్తుల భవనాలు మరియు పచ్చదనంతో కూడిన రహదారులు ఏర్పాటు చేయు చర్యలలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం ద్వారా 32 కోట్ల నిధులతో నూతన భవనం నిర్మాణం ప్రారంభించబడి నిర్మాణ ప్రక్రియ అర్ధాంతరంగా నిలుపుదల చేయబడినది. దీనివలన నగరపాలక సంస్థ పరిపాలనావసరాలకు ఉపయోగపడాల్సిన భవనం నిర్మాణం పూర్తి చేయబడకుండా నిలిచిపోయినది. ఆర్థికంగా నగరపాలక సంస్థకు నష్టం వాటిల్లినది. కావున, నూతనంగా నిర్మించాలని భావించి ప్రారంభించి ఆగిపోయిన భవన నిర్మాణమును వెంటనే చేపట్టి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు అవసరమైన అనుమతి పొంది భవన నిర్మాణమును వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

49/49- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఆస్థి పన్ను, తదితర పన్నులు రాష్ట్ర ప్రభుత్వం CDMA మాడ్యూల్స్ వసూలు చేయు విధానం వలన నగరపాలక సంస్థకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక నిధులు జారీ చేయడం జాప్యం జరుగుచున్నది. దీనివలన సకాలంలో పనులు పూర్తిగా జరగక పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్న స్థితి కొనసాగుచున్నది. కావున CDMA మాడ్యూల్స్ ద్వారా నగరపాలక సంస్థకు చెందిన ఆస్థిపన్ను, తదితర పన్నులు వసూలు చేయు విధానమును రద్దుపరచి నగరపాలక సంస్థ ద్వారానే గతంలో అమలుపరచిన పాత విధానము ననుసరించి నగరపాలక సంస్థ స్వయంగా ఆస్థిపన్ను, తదితర పన్నులు అన్నియు వసూలు చేయునట్లు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

50/50- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలు, హై స్కూల్స్ నందు విద్యా బోధనకు అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణమును మరియు అవసరమైన మరుగు దొడ్ల నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/51- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన G.O.Ms.No.142 FIN-HR1-Plg & Policy Department, Dt.27-08-2018 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాల లందు ది.25-11-1993 ముందు నుండి పని చేయుచున్న ఫుల్ టైమ్ కంటింజెంట్ వర్కర్లకు (షుమారు 15 మంది) వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**Note:** ప్రతిపాదనతో G.O. కాపీ జతపరచడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

52/52- 17వ డివిజన్ లో ఉన్న వై.వి.రావు హాస్పిటల్ చివర ఉన్నటువంటి పార్కులో గత 5 సం. నుండి Walking Track వేయించమని అనేకసార్లు ప్రతిపాదనలు పెట్టాను. ఇంతవరకు పార్కు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. వెంటనే మా డివిజన్ లో ఉన్నటువంటి పార్కుకి Walking Track వేయించవలసినదిగా స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన.

**శ్రీ పల్లెం రవి కుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

53/53- 22వ డివిజన్ కృష్ణలంకలో రణదివెనగర్ కరకట్ట దగ్గర పాకలు వేసి, గేదెలు కట్టేసి అపరిశుభ్రముగా చేయటం వలన స్థానికులు అనారోగ్యానికి గురి అవుతున్నారు. VAS గారికి 3 సం.ల నుండి కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోవటంలేదు. ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. కాబట్టి తక్షణమే పాకలను తొలగించవలెనని స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన. కంప్లైంట్ ని Register Post చేసినా అధికారులు పట్టించుకోవటంలేదు. తక్షణమే చర్యలు తీసుకోవలెనని స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన.

54/54- 22వ డివిజన్ లో ఉన్నటువంటి కర్మల భవన్ మూసివేసినారు. దానిని తక్షణం ఓపెన్ చెయ్యవలెను. స్థానికులు చిన్న చిన్న Functions చేసుకోవటానికి తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. దీనికోసం రూ.10,00,000/-లు కేటాయించినారు. మరమ్మత్తులు చేసి తక్షణం ఓపెన్ చేయవలసినదిగా కార్పోరేటర్ బడ్జెట్ ని ఉపయోగించి స్థానికులకు ఉపయోగపడే విధంగా చేయవలెనని స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన.

55/55- 22వ డివిజన్ సత్యం గారి దొడ్డిలో డ్రైనేజీ ప్రాబ్లమ్ తో చాలా ఇబ్బందిగా ఉన్నది. చిన్న చిన్న సందుల్లో లారీ వెళ్ళడానికి కూడా ఇబ్బందిగా ఉంది. అదేవిధంగా రాణీగారితోటలో కూడా ఇబ్బందిగా ఉంది. వెంటనే UGD Lines కార్పోరేటర్ బడ్జెట్ లో క్రొత్తవి వేయించవలెనని ప్రతిపాదన.

56/56- 22వ డివిజన్ లో కమ్యూనిటీ హాల్ స్థానికులకు వెంటనే కట్టించవలెనని స్థానిక కార్పోరేటరుగా కార్పోరేటర్ బడ్జెట్ లో ఉపయోగించవలెనని కోరుతున్నాను. నిర్మల భవన్ ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కట్టవలసినదిగా ప్రతిపాదన.

**<u>శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

57/57- 17వ డివిజన్ లో పున్నమ్మతోట ఏరియాలో Mid city Hotel back side Drain మీద ఉన్న 48 ఇళ్ళ వారు అనారోగ్యాలకు గురి అగుచున్నందున మేము ఇక్కడ ఇళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోతాము. ఎక్కడైనా ఇళ్ళు ఇప్పించవలసినదిగా స్థానిక కార్పోరేటర్ ని అడుగుతున్నారు. 5 సం.లు అయిపోతున్నా కానీ వారి ప్రాబ్లమ్స్ solve చేయలేకపోయాను. ప్రతి కమీషనర్ గారిని ఆ ప్రాంతానికి తీసుకు వెళ్ళి ఆ ప్రాబ్లమ్స్ గురించి విన్నవించాను. ఇప్పటికైనా వారి ప్రాబ్లమ్స్ అర్థం చేసుకొని వారికి ఎక్కడైనా ఇళ్ళు ఇప్పించవలెనని స్థానిక కార్పోరేటర్ గా ప్రతిపాదన.

**<u>శ్రీ ఎస్.నాగేంద్ర రెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:</u>**

58/58- 1995-2000 సం.లో అప్పటి 2వ డివిజన్ కార్పోరేటర్ ప్రస్తుత 26వ డివిజన్ కి చెందిన శ్రీమతి అండమాని పాపారత్నం గారి ఆర్ధిక పరిస్ధితి చాలా దయనీయంగా ఉన్నది. సొంత ఇల్లు కూడా లేని పరిస్థితి. ప్రభుత్వ పింఛను ద్వారా వచ్చిన దానితోనే జీవనం గడుపుచున్నది. కావున ఆమె యొక్క ఆర్ధిక స్థితిని గుర్తించి గతంలో తాజ్ నోత్ దాస్ గారికి చేసిన సహాయం మాదిరిగానే నగరపాలక సంస్థ ఒక గృహమును కేటాయించటంతోపాటు కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు తగిన రీతిలో ఆర్ధిక సహాయము అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి.ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

59/59- 1995-2000 సం.లో అప్పటి 2వ డివిజన్ కార్పోరేటర్ ప్రస్తుత 26వ డివిజన్ కి చెందిన శ్రీమతి అండమాని పాపారత్నం గారి ఆర్ధిక పరిస్ధితి చాలా దయనీయంగా ఉన్నది. సొంత ఇల్లు కూడా లేని పరిస్థితి. ప్రభుత్వ పింఛను ద్వారా వచ్చిన దానితోనే జీవనం గడుపుచున్నది. కావున ఆమె యొక్క ఆర్ధిక స్థితిని గుర్తించి గతంలో తాజ్ నోత్ దాస్ గారికి చేసిన సహాయం మాదిరిగానే నగరపాలక సంస్థ ఒక గృహమును కేటాయించటంతోపాటు కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు తగిన రీతిలో ఆర్ధిక సహాయము అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

60/60- 13వ డివిజన్ ఫకీర్ గూడెం జంక్షన్ నుండి గ్రీన్ లాండ్స్ వరకు వెళ్ళే మెయిన్ రోడ్డులో గల ఒక అడ్డ రోడ్డు (పంపుల కృష్ణా వీధి) కలదు. ఆ వీధిలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సక్రమంగా పని చేయకపోవటం చేత, ఆ లైను తొలగించి ఆ స్థానంలో నూతన పైపు లైను వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

61/61- బెంజి సర్కిల్ ఫ్లై-ఓవర్ నిర్మాణ సమయములో పటమట లంక, అని సూచించే బోర్డును తొలగించినారు. కానీ పటమటలంకకు వెళ్ళువారు బోర్డు లేకపోవుట చేత ఇబ్బందులు పడుచున్నారు. కావున తొలగించిన పటమటలంకను సూచించే బోర్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/62- 13వ డివిజన్ లోని ఇజ్రాయిల్ పేట చర్చి రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసినారు. దాని లెవెల్స్ ను బందరు రోడ్డులో ఉన్న లైనుతో కలిపి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించి సదరు రోడ్డును CC రోడ్డుగా వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

63/63- పిన్నమనేని పాలీ క్లినిక్ వద్ద గల సైడ్ డ్రైన్ ను నిర్మాణము చేస్తున్న L&T వారు ఆ డ్రైన్ ను వెన్నెల ఆసుపత్రి, సాయినగర్ వరకు తీసుకువచ్చి ఆపినారు. 4 నెలల నుండి దానిని కొనసాగించి ట్రెండ్ సెట్ ముందు వరకు తీసుకువచ్చి ఆపివేసినారు. దానిని ప్రారంభించి ట్రెండ్ సెట్ ముందు నుంచి బ్రదర్సు స్టేషన్ మీదుగా ప్లానులో ఉన్నట్టుగా ఫకీర్ గూడెం మీదుగా బందరు కాలువ వరకు కలపవలసినదిగా L&T వారితో పని చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

64/64- బెంజి సర్కిల్ ఫ్లై-ఓవర్ నిర్మాణ సమయములో ఆ సర్కిల్ వద్ద గల హై మాస్ట్ లైట్లను తొలగించినారు. సదరు తొలగించిన హై మాస్ట్ లైట్లను SVS కళ్యాణమండపము వద్ద గల నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

65/65- బెంజి సర్కిల్ నుండి రామలింగేశ్వర నగర్ స్క్రూ బ్రిడ్జి వరకు ఫ్లై-ఓవర్ నిర్మాణము జరుగుచున్నందున, SVS కళ్యాణమండపము వద్ద పటమటలంకలోనికి వెళ్ళుటకు రోడ్డు మూసుకుపోవుచున్నది. కావున అక్కడ రోడ్డు మూసివేయకుండా ఒక సబ్-వే ను ఏర్పాటు చేయవలసినదిగా నేషనల్ హై వే వారిని కోరుతూ తీర్మానించవలెనని ప్రతిపాదించుచున్నాను.

66/66- 13వ డివిజన్ లోని పటమట లంక మెయిన్ రోడ్డు నేషనల్ హైవే నుండి పెద్ద రామాలయము ప్రక్కగా చెన్నుపాటి శేషగిరి రావు డివైడర్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసినారు. ఆ రోడ్డు అంతా అధ్వాన్నముగా తయారైనది. సదరు రోడ్డును గత కమీషనరు గారు, అధికారులు పరిశీలన చేసి అంచనాలు రూపొందించామని తెలిపారు. గతంలో జరిగిన

జన్మభూమి కార్యక్రమంలో కూడా అప్పటి పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి గారు కూడా అప్పటి కమీషనర్ గారికి చెప్పినారు. కానీ ఇప్పటివరకు టెండర్లు పిలువలేదు. సదరు రోడ్డు అధ్వాన్నంగా ఉన్నందున అనేక ప్రమాదములు జరుగుచున్నవి. కావున సదరు రోడ్డును త్వరితగతిన నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

67/67- గాయత్రీనగర్ మెయిన్ రోడ్డు నందు R.S.No.124 యందు రోడ్డు స్థలమును Conveyance Deed క్రింద 72.33 గజాలు Registration నగరపాలక సంస్థ దృష్టికి రాకుండా చేయించుకున్నారు. సదరు రిజిస్ట్రేషన్ ను రద్దు చేయవలసినదిగా ప్రభుత్వం వారిని కోరుచూ మరియు సదరు రోడ్డు కార్నర్ ను విస్తరించుటకు తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

68/68- 13వ డివిజన్ గుప్తా కళ్యాణమండపం లోని ఇజ్రాయిల్ పేటలో నగరపాలక సంస్థ స్థలం కలదు. దానిలో ఉన్న కొన్ని ఆక్రమణలను తొలగించి ఇళ్ళు కేటాయించినారు. మిగిలిన వాటిని కూడా తొలగించి ఆ స్థలమును విలువైన సబ్-స్టేషన్ నిర్మాణము కొరకు విద్యుత్ శాఖకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

69/69- 52వ డివిజన్ NTR నగర్ నందు నివాసం ఉంటున్న యాదవ కులస్థులు డివిజన్ నందు వారి ఆరాధ్య కులదైవం అయినటువంటి శ్రీకృష్ణుడి విగ్రహం ఏర్పాటు చేసినట్లైతే యాదవ కులస్థులు అందరూ ఆ విగ్రహానికి పూజలు చేసుకుంటామని కోరుచున్నారు. కావున ఆ విగ్రహం వారు ఏర్పాటు చేసుకొనుటకు ముందుకు వచ్చియున్నారు. G+3 అపార్టుమెంట్స్ ప్రక్కన సబ్-స్టేషన్ ఎదురు స్థలం నందు కొంత భాగం నందు స్థలం కేటాయించి వారి కులదైవం అయినటువంటి శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/70- 52వ డివిజన్ NTR నగర్ నందు నివాసం ఉంటున్నటువంటి అనేకమంది NTR అభిమానులు, తెలుగింటి ఆడపడుచులు, డివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు నా ద్వారా కౌన్సిల్ ముందుకు గతంలో తేబడి న్యూ రాజరాజేశ్వరీపేట NTR నగర్ గా నామకరణం చేస్తూ కౌన్సిల్ ఆమోదం పొందడం జరిగినది. NTR నగర్ గా ఆ ప్రాంతవాసులకు నగర ప్రజలకు తెలియపరుచుటకు డివిజన్ నందు బుడమేరు బ్రిడ్జి ప్రవేశం మొదటి భాగం నందు మరియు కొత్త రాజరాజేశ్వరీ పేట రైల్వే గేటు ఇవతల భాగం వద్ద ఈ రెండు ప్రాంతాల నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు గారి జ్ఞాపకార్థం న్యూ రాజరాజేశ్వరీ పేట NTR నగర్ గా ఈ పేరును పై తెలిపిన రెండు ప్రాంతాల నందు ఐరన్ తో

కూడినటువంటి ఆర్చీలను మా సొంత నిధులతో ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

71/71- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.26 Finance (HR1-Plg&Policy) Dept., dt.19-02-2019 ను విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానముగా రికార్డు చేసి ఆ G.O. లో పేర్కొన్న అంశాలు ప్రకారం నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న NMR & Dialy Wages / Full time, Part time contingent కార్మికులందరికీ వర్తింపు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**Note:** G.O. కాపీ ఈ ప్రతిపాదన లేఖతో జతపరచడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

72/72- 17వ డివిజన్ లో Y.V.Rao Hospital రోడ్డు చివర వంతెన నిర్మాణము కొరకు మొదటి కౌన్సిల్ లో ప్రతిపాదన పెట్టాను. తీర్మానం OK చేసినారు. నీటిపారుదల శాఖకు refer చేశారు. కానీ ఇంతవరకు వంతెన నిర్మాణం గురించి ప్రస్తావన లేదు. బందరు రోడ్డు ట్రాఫిక్ దృష్ట్యా వెంటనే ఆ వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

73/73- గతంలో 14వ డివిజన్ కృష్ణా నది లోతట్టు ప్రాంతములో గల ప్రాంతమును ఆక్రమణదారులు ఆక్రమించుకుని నివాసం ఉంటున్నారు. ఆ సందర్భముగా నాకు కూడా ఒక నివాస గృహం కలదు. దానికి పన్ను విధించడం వలన నేను కూడా కొంతకాలం పన్ను చెల్లించినాను. ఆ ఇంటి Asst.No.1073129074, Ward No.14. కానీ, సదరు స్థలంలో అప్పటి కమీషనరుగారు గౌరవ వీరపాండియన్ గారు స్థానికుల విజ్ఞప్తి మేరకు, నా అంగీకారం మేరకు నగరపాలక సంస్థ నిధులతో కమ్యూనిటీ హాల్ భవనం నిర్మించినారు. కానీ, సదరు Asst.Number కంటిన్యూ అగుచున్నది. కావున సదరు అసెస్మెంట్ నెంబర్లను నా పేరుతో తొలగించుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

74/74- 25వ డివిజన్ లోని మంచినీటికి సంబంధించిన పైపు లైన్స్ అన్నీ కూడా డివిజన్ మొత్తం మీద చాలా చోట్ల లీకేజీ, కొన్ని చోట్ల డ్రైన్ వాటర్ తో కలవడం, ఇలా నా యొక్క డివిజన్ మొత్తం కొండ ప్రాంతం అవ్వడం వలన చాలా ఇబ్బందికరంగా నీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున 25వ డివిజన్ లోని పైపు లైను వర్కులు పూర్తి చేస్తూ కొత్త పైపు లైన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య , 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

75/75- 28వ డివిజన్ పరిధి లోని క్రాంబ్వే రోడ్డు చివర ప్రాంతమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించిన సంపు ప్రాంతములో సంపు నిర్మించగా మిగిలిన 500 గజాలలో కమర్షియల్ కాంప్లెక్స్ ను నిర్మించాలని కోరుతున్నాను. ఆ ప్రాంతములో కార్పోరేషన్ కి సంబంధించిన రోడ్లను హాకర్స్ ఆక్రమించుకుని ట్రాఫిక్ కి ఇబ్బందులు సృష్టిస్తున్నారు. కావున దయచేసి ఆ ప్రాంతాన్ని సర్వే చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

76/76- 28వ డివిజన్ పరిధి లోని వివిధ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసిన తరువాత రోడ్లను గోతులు పూడ్చక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున ఆ ప్రాంతాలను గుర్తించి ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**ది.22-06-2019 శనివారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

77/77- విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివసించు వారిని మరియు రోడ్డును వెడల్పు చేసినప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి గ్రామము నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి గ్రామములో నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోకి రాదు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నది. కావున అక్కడ పారిశుద్ధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో షుమారుగా 40,000 మంది జనాభా నివసించుచున్నందున సదరు గృహవాసులు నివసించు ప్రదేశములో రోడ్లు ఊడ్చుట, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైనందున కౌన్సిల్ తీర్మానము నెం.96, తేది.11-04-18 ద్వారా 41 మంది కాంట్రాక్టు వర్కర్లను E-Procurement పద్ధతిపై టెండర్లను పిలువగా M/s.ఇండియన్ సెక్యూరిటీ ఫోర్సు, విజయవాడ వారు కాంట్రాక్టును పొంది 41 మంది కాంట్రాక్టు వర్కర్ల ద్వారా ది.19-06-2018 నుండి జక్కంపూడి కాలనీ నందు శానిటేషన్ పనిని నిర్వహించుచున్నారు. సదరు టెండరు యొక్క కాలపరిమితి ది.18-06-19తో ముగియుచున్నది.

E-Procurement ద్వారా టెండర్లను ఆహ్వానించుటకు కొంత సమయము పట్టును. ది.19-06-2019 నుండి ది.31-07-2019 వరకు పాత నియమ నిబంధనల ప్రకారము M/s.ఇండియన్ సెక్యూరిటీ ఫోర్సు, విజయవాడ వారి ద్వారా పనులు నిర్వహించుటకు అనుమతి కోరటమైనది.

వీరి సేవలు అవసరమైనందున సదరు జక్కంపూడి కాలనీ నందు వివిధ పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు మరలా ఒక సంవత్సర కాలమునకు గాను 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రీని ప్రస్తుతము DWCUA/CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక అవుట్ సోర్సింగ్ వర్కరునకు రూ.12,000/-లు మరియు ESI @ 4.75% మరియు EPF 13% చొప్పున మరియు కాంట్రాక్టు కమీషను 5% ప్రొవిజన్ చూపగా క్రింద పట్టికలో చూపబడిన ప్రకారముగా అంచనా వచ్చినది.

| | | | |
|---|---|---|---|
| 41X365=14965 | 14965Man Days | @ Rs.12,000/- P.M for each contract worker | Rs.59,04,000/- |
| Sub total amount Rs. | | | Rs.59,04,000/- |
| Add ESI Employer Share @ 4.75% | | | Rs.2,80,440/- |
| Add EPF Employer Share @ 13% | | | Rs.7,67,520/- |
| Provision for contract commission @ 5% | | | Rs.2,95,200/- |
| Total | | | Rs.72,47,160/- |
| Or say | | | Rs.72,47,200/- |

జక్కంపూడి కాలనీ నందు శానిటేషన్ పనుల నిర్వహణ నిమిత్తముగా అంచనా తయారు చేయగా రూ.72,47,200/-లు (అక్షరాలా డెబ్బై రెండు లక్షల నలభై ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) అవసరమగుచున్నవి. కావున సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుటకు (2019-20) బడ్జెట్ నందు రూ.1,80,00,000/-లు చూపబడినవి. కావున 41 మందిని E-Procurement పద్ధతిపై టెండర్లను పిలుచుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F2-107785/2018)

78/78- భారత ప్రభుత్వము వారు దేశములో ఉన్న 500 నగరములలో ప్రాధమిక సౌకర్యములు మెరుగుపరచుటకు గాను ది.25-06-2015వ తేదిన భారత ప్రధానమంత్రి గారిచే ప్రతిష్ఠాత్మకముగా "అమృత్" (అటల్ మిషన్ ఫర్ రేజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్సఫర్మేషన్) పధకమును ప్రారంభించియున్నారు. ఈ అమృత్ పధకములో భాగముగా దేశములో 1 లక్ష జనాభా కంటే ఎక్కువ ఉన్న నగరములలో ప్రాధమిక సౌకర్యాలు మెరుగుపరచుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

అమృత్ పధకం మరియు దాని క్రింద చేయ తగిన ప్రాజెక్టుల వివరములు కౌన్సిల్ వారి ముందుంచగా సదరు పధకములో విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ ప్రాజెక్టులు చేపట్టుటకు ది.03-11-2015న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు C.R.No.324 ద్వారా ఆమోదించినారు.

అమృత్ ప్రాజెక్టు మొదటి సంవత్సరము క్రింద మంచినీటి సరఫరా పధకమునకు రాష్ట్ర ప్రభుత్వమువారు రూ.87.43 కోట్లకు G.O.Ms.No.74, MA&UD, Dt.27-03-2016 నందు పరిపాలనా ఆమోదం ఇచ్చియున్నారు. ఈ పధకము క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు

మరియు విజయవాడ నగరపాలక సంస్థ వారు వెచ్చించవలసిన భాగస్వామ్య నిధుల వాటా ఈ క్రింది విధముగా ఉండును:

| క్రమ. సంఖ్య | సంస్థ | % వాటా | మొత్తము (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1 | కేంద్ర ప్రభుత్వము | 33.33% | 24.17 |
| 2 | రాష్ట్ర ప్రభుత్వము | 20.00% | 14.50 |
| 3 | విజయవాడ నగరపాలక సంస్థ | 46.67% | 33.83 |
| | **అమృత్ పథకము మొత్తము** | | **72.50** |
| 4 | నిర్వహణ వ్యయము (VMC) | | 6.13 |
| 5 | పన్నులు (VMC) | | 8.80 |
| | **పథకం మొత్తము విలువ** | | **87.43** |

పై పథకమును చేపట్టుటకు ది.04-04-2016న కౌన్సిల్ వారి ముందుంచగా నగరపాలక సంస్థచే వెచ్చించవలసిన నిధులు, నగరపాలక సంస్థ భరించలేదని నిర్ణయించి ఈ మొత్తము పథకమునకు విజయవాడ నగరపాలక సంస్థ వాటాగా వెచ్చించవలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వము వారిచే ప్రత్యేక నిధుల కేటాయింపు ద్వారా పొంది పని పూర్తి చేయుటకు తీర్మానము నెం.7/7 నందు ఈ క్రింది విధముగా తీర్మానించుట జరిగినది.

*"**విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నగరపాలక సంస్థ చెల్లించవలసిన వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వము వారిని చెల్లించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది**"*

పై తెలిపిన కౌన్సిల్ వారి తీర్మానము మేరకు నగరపాలక సంస్థ వాటా క్రింద భరించవలసిన మొత్తము రూ.48.76 కోట్లకు గాను ప్రభుత్వము వారి ఉత్తర్వులు C.No.6018/2015-B4, ది:15-04-2018 మేరకు 14వ ఆర్థిక సంఘము 2015-16 సంవత్సరమునకు మంజూరు చేసిన నిధుల నుండి రూ.42.63 కోట్లు అమృత్ పథకమునకు వినియోగించుటకు ఉత్తర్వులు ఇచ్చి వుండగా దాని ప్రకారము నగరపాలక సంస్థచే భరించవలసిన మొత్తము రూ.48.76 కోట్లకు గాను రూ.42.63 కోట్లను 14వ ఆర్థిక సంఘము నిధులను మరియు అమృత్ పథకము నిధులను కలిపి ఈ క్రింద చూపిన అంచనాలు తయారు చేయడమైనది మరియు G.O.Ms.No.6, Dt.02-01-2017 గల ప్రభుత్వము వారి ఆదేశములతో ఈ పథకము అమలుపరచుటకు అవసరమగు DPR ను APUIAML వారిచే రూ.87.43 కోట్లకు తయారుచేయడమైనది.

**<u>మొదటి దశ అంచనాల విలువ రూ.87.43 కోట్లు.</u>**

| | | |
|---|---|---|
| కేంద్ర ప్రభుత్వము నుండి | - | రూ.24.17 కోట్లు |
| రాష్ట్ర ప్రభుత్వము నుండి | - | రూ.14.50 కోట్లు |
| 14వ ఆర్థిక సంఘము నిధులు (నగరపాలక సంస్థ వాటా క్రింద) | - | రూ.42.63 కోట్లు |
| నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి | - | రూ.6.13 కోట్లు |
| **మొత్తము** | - | **రూ.87.43 కోట్లు** |

అమృత్ పథకం నిబంధనల మేరకు, మొదటి విడతగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు రూ.7.87 కోట్లు నగరపాలక సంస్థకు విడుదల చేసియున్నారు.

అమృత్ పథకములో చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరములు.

1. డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఉన్న చోట ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షను ఏర్పాటు చేయుట.
2. డిస్ట్రిబ్యూషన్ లైన్స్ లేని చోట డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షను ఏర్పాటు చేయుట.

**ఈ పథకము చేపట్టబడు ప్రాంతాలు:**

ఈ పథకమును 2 భాగములుగా ఈ క్రింద తెలియపరచిన విధానములో అమలు చేయుటకు APUIAML వారు ప్రతిపాదించినారు.

**<u>పార్టు -1 :</u>** స్మార్ట్ మంచి నీటి సరఫరా పథకమును ఎంచిన ప్రదేశములలో అభివృద్ధి చేయుట (14 ప్రదేశములు)

| **క్ర.సం** | **సర్కిల్** | **డివిజన్ నెం.** | |
|---|---|---|---|
| | | పార్టు | **మొత్తము** |
| 1 | సర్కిల్-1 | 26, 28 & 29 | --- |
| 2 | సర్కిల్-2 | --- | 45, 46 & 47 |
| 3 | సర్కిల్-3 | 2, 3, 8, 13 & 17 | 9 |

**<u>పార్టు -2 :</u>** మంచినీటి సరఫరా అందని ప్రదేశములలో ఏర్పాటు చేయుట

| **క్ర.సం** | **సర్కిల్** | **డివిజన్ నెం.** | |
|---|---|---|---|
| | | **పార్టు** | **మొత్తము** |
| 1 | సర్కిల్-1 | 25, 26, 27, 29, 30, 32 నుండి 36 వరకు, 39, 40, 49, 50 | ---- |
| 2 | సర్కిల్-2 | 1, 5, 19, 20, 21, 42, 43, 44, 45, 46, 47, 51 నుండి 59 వరకు | ---- |
| 3 | సర్కిల్-3 | 2, 3, 4, 6 నుండి 14 వరకు 17, 22 | ---- |

ఈ పథకము ద్వారా చేపట్టబడు పనుల వివరములు:

| **క్ర.సం** | **విషయము** | **వివరణ** |
|---|---|---|
| 1 | మంచినీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు. | • ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేయుట. |
| 2 | డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఏర్పాటు. | • పురాతన పైప్ లైన్ల స్థానంలో కొత్త పైప్ లైన్లను వేయుట<br>• పైప్ లైన్ లేని ప్రదేశాలలో క్రొత్త పైప్ లైన్ వేయుట.<br>• తక్కువ సామర్ధ్యము గల పైప్ లైన్ల స్థానంలో ప్రస్తుత అవసరములకు అనుగుణముగా ఎక్కువ సామర్ధ్యము గల పైప్ లైన్లు వేయుట. |

| | | |
|---|---|---|
| | | • ఒత్తిడిని నియంత్రించు పరికరాలను (Pressure control device) ఏర్పాటు చేయుట.<br>• Sluice valve లను అవసరమైన చోట అమర్చుట.<br>• నీటి పరిమాణము లెక్కించుటకు Flow meters ను అమర్చుట.<br>• మంచినీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించుటకు కావలసిన sensors ను అమర్చుట.<br>• Chlorine dosage పరికరాలను ఏర్పాటు చేయుట.<br>• మరియు వీటిని SCADA తో అనుసంధానము చేయుట. |

ఈ పధకము అమలుచేయుట వలన ఉపయోగాలు.

- మంచినీటి వృధాను కనిపెట్టి అరికట్టవచ్చు. దీని వలన ఉత్పత్తి ఖర్చు తగ్గును.
- నీటి వినియోగంపై సరియైన అవగాహన పెంచినచో తక్కువ నీటి వినియోగము ద్వారా తక్కువ ఖర్చు అగును.
- ప్రతి ఇంటికి తగినంత ఒత్తిడితో నిరంతర నీటి సరఫరా చేయవచ్చు.
- సామాజిక ఆర్థిక స్థితులను మెరుగుపరచవచ్చు.
- నీటి వినియోగమునునుసరించి నీటి పన్ను నిర్ణయించబడును. నీటి వినియోగము పెరిగే కొలది telescopic పద్ధతిలో charges నిర్ణయించబడును.

పైన ఉదహరించిన అంచనా విలువ రూ.87.43 కోట్లతో రెండు సార్లు టెండరు పిలుచుట జరిగినది. కానీ, టెండరులో ఎవరూ పాల్గొనలేదు. తదుపరి 2018-19 రేట్లు అమలులోకి వచ్చినందున పెరిగిన రేట్ల ప్రకారము అంచనా తయారు చేయగా అంచనా విలువ రూ.95.91 కోట్లు అయినది అనగా రూ.8.48 కోట్లు పెరిగినది, సదరు సవరించిన అంచనా రూ.95.91కోట్లకు సవరించిన పరిపాలనా ఆమోదము కొరకు ప్రభుత్వము వారికి పంపగా ప్రభుత్వము వారు G.O.Ms.No.22 MA&UD (UBS) Dept., Dt.11-01-2019 ద్వారా ఈ క్రింది విధముగా పరిపాలనా ఆమోదము ఇచ్చినారు.

| | | |
|---|---|---|
| కేంద్ర ప్రభుత్వము నిధులు | - | రూ.24.17 కోట్లు |
| రాష్ట్ర ప్రభుత్వము నిధులు | - | రూ.14.50 కోట్లు |
| 14వ ఆర్థిక సంఘము నిధులు (నగరపాలక సంస్థ వాటా క్రింద) | - | రూ.42.63 కోట్లు |
| నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి | - | రూ.14.61 కోట్లు |
| **మొత్తము** | - | **రూ.95.91 కోట్లు** |

పైన ఉదహరించిన విషయములననుసరించి 2018-19 రేట్లతో నిరంతర (24X7) నీటి సరఫరా ప్రణాళిక పనులు చేపట్టుటకు ప్రభుత్వము వారు పరిపాలనా ఆమోదము మంజూరు చేసిన అంచనా రూ.95.91 కోట్లు కౌన్సిల్ వారి ముందుంచుచూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల మరియు 14వ ఆర్థిక సంఘ నిధుల పైబడి అదనముగా అవసరమగు రూ.14.61 కోట్లు 14వ ఆర్థిక సంఘ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (Rc.E9-134307/WS/2015)

79/79- డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారు సర్క్యులర్ నెం.C.No.6018/2015-B4, తేది.14-12-2018 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 14వ ఆర్థిక సంఘు నిధుల నుండి 2018-2019వ సంవత్సరమునకు గాను మొత్తము రూ.43,25,67,604.00 విడుదల చేయుట జరిగినది. వాటి నుంచి IEC Activities (1%) రూ.43,25,676.00 Capacity Building (1%) రూ.43,25,676.00 నకు కేటాయించుచూ మిగిలిన రూ.42,39,16,252.00 నకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) తయారు చేయవలసినదిగా కోరుచున్నారు.

అమృత్ పథకం మరియు దాని క్రింద చేయ తగిన ప్రాజెక్టుల వివరములు కౌన్సిల్ వారి ముందుంచగా సదరు పథకములో విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ ప్రాజెక్టులు చేపట్టుటకు ది.03-11-2015న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు C.R.No.324 ద్వారా ఆమోదించినారు.

అమృత్ ప్రాజెక్టు మొదటి సవత్సరము క్రింద మంచినీటి సరఫరా పథకమునకు రాష్ట్ర ప్రభుత్వము వారు రూ.87.43 కోట్లకు G.O.Ms.No.74 MA&UD, Dt.27-03-2016 నందు పరిపాలనా ఆమోదం ఇచ్చియున్నారు. ఈ పథకము క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మరియు విజయవాడ నగరపాలక సంస్థ వారి భాగస్వామ్య నిధులతో చేపట్టవలసియున్నది. కావున ఈ పథకమును చేపట్టుటకు ది.04-04-2016న కౌన్సిల్ వారి ముందుంచగా నగరపాలక సంస్థచే వెచ్చించవలసిన నిధులు, నగరపాలక సంస్థ భరించలేదని నిర్ణయించి ఈ మొత్తము పథకమునకు విజయవాడ నగరపాలక సంస్థ వాటాగా వెచ్చించవలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వము వారిచే ప్రత్యేక నిధుల కేటాయింపు ద్వారా పొంది పని పూర్తి చేయుటకు తీర్మానము నెం.7/7 నందు ఈ క్రింది విధముగా తీర్మానించుట జరిగినది.

***"విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నగరపాలక సంస్థ చెల్లించవలసిన వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వము వారిని చెల్లించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది"***

పై తెలిపిన కౌన్సిల్ వారి తీర్మానము మేరకు నగరపాలక సంస్థ వాటా క్రింద భరించవలసిన మొత్తము రూ.48.76 కోట్లకు గాను ప్రభుత్వము వారి ఉత్తర్వులు Circular No.6018/2015-B4, ది.15-04-2018 మేరకు 14వ ఆర్థిక సంఘము 2015-16 సంవత్సరమునకు మంజూరు చేసిన నిధుల నుండి రూ.42.63 కోట్లు అమృత్ పథకమునకు వినియోగించుటకు ఉత్తర్వులను కౌన్సిల్ వారిచే C.R. No.4/320, ది:03-11-2018 ద్వారా ఆమోదించడమైనది. దీని ప్రకారము నగరపాలక సంస్థచే భరించవలసిన మొత్తము రూ.48.76 కోట్లకు గాను రూ.42.63 కోట్లను 14వ ఆర్థిక సంఘము నిధులను మరియు అమృత్ పథకము నిధులను కలిపి రూ.87.43 కోట్లకు అంచనాలు తయారుచేసి టెండర్లు పిలవగా, చివరి టెండరు ది:25-02-2019 టెండరుదారులు పాల్గొనలేదు.

దరిమిలా, అంచనాలను అమలులో ఉన్న షెడ్యూల్ అఫ్ రేట్స్ ప్రకారము రివైజ్ చేయగా మొత్తమును రూ.95.91 కోట్లను పరిపాలన మంజూరు కొరకు ప్రభుత్వం వారిని కోరగా, G.O.Ms.No.22 MA&UD (UBS) Department, ది.11-01-2019 ద్వారా నగరపాలక

సంస్థకు ఆమోదము ఇచ్చుచూ పెరిగిన అంచనా విలువ రూ.14.61 కోట్లు మొత్తం విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతించారు.

పిదప, 14వ ఆర్ధిక సంఘము నిధుల వినియోగముపై డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, వారి Circular No.6018/2015-B4, Dt.14-12-2018 of DMA, Guntur నందలి నిబంధనలను అనుసరించి నగరములోని నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, రోడ్లు మరియు కాంపౌండ్ వాల్స్ కు సంబంధించిన పనులలో ప్రాధాన్యతా క్రమమును గుర్తించి టెక్నికల్ వర్కింగ్ గ్రూప్ వారిచే ఆమోదించబడిన ఈ దిగువ తెలిపిన ప్రతిపాదనలు చేయబడినవి.

విజయవాడ నగరములో 1 నుండి 11వ వార్డుల వరకు గంగిరెద్దుల దిబ్బ నందు గల 46 ఎం.ఎల్.డి నీటి సరఫరా శుద్ధి కేంద్రం నుండి: 12 మరియు 14 వార్డులకు రామలింగేశ్వర నగర్ 10 ఎం.ఎల్.డి ఇన్ ఫిల్టరేషన్ వెల్స్ నుండి: 15, 16, 22, 23 & 24వ వార్డులకు గ్రౌండ్ వాటర్ బోరు వెల్స్ నుండి ప్రస్తుతము మంచినీటి సరఫరా జరుగుచున్నది.

రామలింగేశ్వర నగర్ 10 ఎం.ఎల్.డి ఇన్ ఫిల్టరేషన్ వెల్ నుండి మరియు గ్రౌండ్ వాటర్ బోరు వెల్స్ నుండి సరిపడు స్థాయిలో నీటి ఉత్పాదన లేకపోవుట వలన 12, 14, 15, 16, 22 మరియు 24వ వార్డుల ప్రజలు మంచినీటి సరఫరా కొరత ఎదుర్కొనుచున్నారు. 1 మరియు 2వ వార్డులు నగర విస్తరణ పరిధిలోనికి వచ్చుచున్నవి. ఈ పరిస్థితులలో ప్రస్తుత మరియు భావి అవసరములకు అనుగుణముగా గంగిరెద్దుల దిబ్బపై అదనముగా మరియొక 46 ఎం.ఎల్.డి మంచినీటి శుద్ధి ప్లాంట్ నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది. గంగిరెద్దుల దిబ్బ నీటి శుద్ధి ప్లాంటునకు ప్రకాశం బ్యారేజి ఎగువ భాగము నుండి ముడి నీరు సరఫరా చేయు ప్రధాన పైపు లైను గతములోనే, భవిష్యత్తు అవసరముల కొరకు అనగా 92 ఎం.ఎల్.డి ముడి నీటి సరఫరాకు వీలుగా ఏర్పాటు చేయుట జరిగినది.

ప్రస్తుత బోరువెల్స్ మరియు రామలింగేశ్వర నగర్ 10 ఎం.ఎల్.డి ఇన్ ఫిల్టరేషన్ వెల్స్ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయముగాను రాబోవు రోజులలో విస్తరింపబడు నగరమునకు మంచినీటి సరఫరా అవసరములు తీర్చుట కొరకు గంగిరెద్దుల దిబ్బ నందు మరియొక 46 ఎం.ఎల్.డి అదనపు మంచినీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణమునకు గాను మంజూరు కాబడిన 2018-19 సంవత్సరము యొక్క 14వ ఆర్ధిక సంఘం నిధుల లభ్యత మేరకు ఈ దిగువ ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

| **S. No.** | **Name of the work** | **Estimate amount Rs. In Lakhs** |
|---|---|---|
| 1. | Construction of 46 MLD (10 MGD) capacity Rapid gravity filtration plant in Circle-3 area. | 16,40,00,000.00 |
| 2. | Construction of raw water intake well for 46 MLD filtration plant in Circle-3 area. | 1,89,00,000.00 |
| 3. | Providing DI pumping main from HWW to Krishna lanka nallagate centre in 22nd Division-3. | 9,49,16,252.00 |
| | ULB Matching Contribution under AMRUT Scheme | 14,61,00,000.00 |
| **Total** | | **42,39,16,252.00** |
| IEC Activities | | 43,25,676.00 |
| Capacity Building | | 43,25,676.00 |
| **Grand Total** | | **43,25,67,604.00** |

కావున 2018-2019 సంవత్సరమునకు 14వ ఆర్థిక సంఘం ద్వారా AMRUT పథకములో నగరపాలక సంస్థ యొక్క వాటాతో కలిపి కేటాయింపబడిన రూ.42,39,16,252.00 నిధులతో పైన తెలిపిన 3 పనులకు ఆమోదం కొరకు మరియు ఇతరములు అనగా IEC Activities రూ.43,25,676.00 Capacity Building రూ.43,25,676.00 మొత్తము రూ.43,25,67,604.00 నకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

(Rc.CDB-141490/2015)

80/80- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి దీపముల విభాగమునకు సంబంధించిన 3 సర్కిళ్లలో (AE-1, 2 & 3) గల సర్వీసబుల్ మరియు అన్-సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ ను విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ఈ క్రింది పట్టికలో నిర్ణయించబడిన రేట్ల ప్రకారము **ఈ-ఆక్షన్** పద్ధతి ద్వారా వేలము వేయవలసినదిగా MSTC విజయవాడ వారిని కోరడమైనది.

ఇందుపై MSTC విజయవాడ వారు నిర్వహించిన **ఈ-ఆక్షన్** నందు అన్-సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ ను కౌన్సిల్ వారి C.R.No.107, తేది.17-05-2018 ప్రకారము ఆమోదము పొందిన పిదప లాట్ నెం.2, 3 & 4 లను హెచ్చు పాటదారులకు అప్పగించడమైనది. అదేవిధముగా మిగిలిన లాట్లకు అనగా 1, 5 & 6 కు వేలము ప్రక్రియ ఈ క్రింది విధముగా నిర్వహించినారు.

| లాట్ నెం | ఎలక్ట్రికల్ ఐటమ్స్ | పాట దారులు | అన్ – సర్వీసబుల్ ఎలక్ట్రికల్ మెటీరియల్స్ | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | Qty | రేటు | VMC వారి అంచనా విలువ రూ. | MSTC వారి పాటదారుల విలువ రూ. | GST | TCS | మొత్తము |
| 1 | 40 W ట్యూబ్ లైట్ ఫిక్చర్స్ **(అన్ – సర్వీసబుల్ )** | J.K ఓల్డ్ ఐరన్ మర్చంట్ | 4688 | 120 | 562560 | **275009** | 33001 | 3111 | **311121** |
| 5 | 250 W S.V. లాంప్ ఫిక్సర్స్ **(అన్ – సర్వీసబుల్ )** | సదరన్ మెటల్స్ | 620 | 825 | 511500 | **400000** | 48000 | 4525 | **452525** |
| 6 | 2 x 400 W S.V. లాంప్ ఫిక్సర్స్ **(అన్ – సర్వీసబుల్ )** | సదరన్ మెటల్స్ | 70 | 1200 | 84000 | **84999** | 10200 | 962 | **96161** |

పై ఉదహరించిన పట్టికల ప్రకారము MSTC విజయవాడ వారు నిర్వహించిన **ఈ-ఆక్షన్** నందు లాట్ నెం.6 మాత్రమే నగరపాలక సంస్థ వారిచే నిర్ణయించబడిన అంచనా విలువ కంటే హెచ్చు మొత్తము వచ్చినది మరియు లాట్ నెం.5 నగరపాలక సంస్థ వారిచే నిర్ణయించబడిన అంచనా విలువ రూ.5,11,500/-లకు గాను రూ.4,00,000/-లుగా వచ్చినది. ఈ లాట్ నెం.5 లోని మెటీరియల్ ను వివిధ పర్యాయములు ఆక్షన్ నిర్వహించగా వాటి అన్నిటికన్నా

ఈ పర్యాయము ఎక్కువగా రూ.4,00,000/-లుగా వచ్చినది. అందుచేత లాట్ నెం.5 ను అధికారుల ఆమోదం కొరకు సూచించడమైనది.

కావున MSTC విజయవాడ వారు నిర్వహించిన **ఈ-ఆక్షన్** నందు లాట్ నెం.5 మరియు 6 లో హెచ్చు పాటదారుల విలువను పరిశీలించి ఆమోదించుటకు మరియు ఆమోదించిన విలువలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.E3-155972/2016)

81/81- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు 91 మంది పర్మినెంట్ వర్కర్స్ మరియు 22 DWCUA/CMEY గ్రూపుల ద్వారా షుమారు 144 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్స్ ను పూర్తి చేయుట, అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకు గాను (UCD) ద్వారా 144 మంది వర్కర్స్ 22 గ్రూపులు ద్వారా పై నిబంధనలు అనుగుణంగా గతములో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించటం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాలపరిమితి ది.31-03-2019 వరకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.11, తేది.11-04-2018 నందు వారిని కొనసాగించుటకు ఆమోదించియున్నారు.

సదరు వర్కర్స్ నకు గవర్నమెంట్ వారి G.O.Rt.No.855, Dt.17-09-2018 ననుసరించి కనీస వేతనం రూ.12,000/-లు చెల్లించవలసియున్నది. ఒక సంవత్సరం కాలమునకు గాను అనగా 140 మంది వర్కర్లకు గాను ది.01-04-2019 నుండి ది.31-03-2020 వరకు షుమారుగా రూ.200 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతో పాటుగా Insurance, EPF లందు యజమాని వాటాతో సహా కలిపి మరియు ESI కూడా చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు నిమిత్తము 2019-2020 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు ఎవెన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు నెం. 230-51-01 నందు రూ.200 లక్షలు కేటాయించడమైనది.

కావున సదరు 22 గ్రూపులకు చెందిన 144 మందిని ఒక సంవత్సర కాలం పాటు అనగా ది.01-04-2019 నుండి ది.31-03-2020 వరకు కొనసాగించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.No.H2-127725/15)

82/82- శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ డివిజన్ కార్పోరేటర్ గారు 49వ డివిజన్ పరిధిలోని Dr.No.19-13-14 నుండి 19-13-18 వరకు గల వీధికి "షేక్ ఇస్మాయిల్" అని నామకరణం చేయవలసినదిగా ట్రాఫిక్ & స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారికి ప్రతిపాదన సమర్పించగా ది.11-10-2018న తీర్మానము నెం.35 నందు ఆమోదించియున్నారు. తదుపరి సదరు తీర్మానము తేది.03-11-2018న జరిగిన కౌన్సిల్ సమావేశమునకు సదరు అంశము రాగా కౌన్సిల్ 61/377 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించియున్నారు.

సదరు తీర్మానమునుపై అభ్యంతరము వ్యక్తము చేస్తూ స్థానికులు కొంత సమాచారముతో పరిశీలన చేయవలసినదిగా కమీషనరు గారికి వినతి పత్రము ఇచ్చియున్నారు. వారి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని పరిశీలన చేయగా అప్పటి 17 మరియు 22 డివిజన్ కార్పోరేటర్ మరియు మాజీ శాసన సభ్యులైన కాకర్లపూడి సుబ్బరాజు గారు తమ లేఖలో సదరు వీధికి వారు కార్పోరేటర్ గా ఉన్నప్పుడే సదరు వీధికి "కమాల్ స్ట్రీట్" అని నామకరణం చేసియున్నామనియు, అదేవిధముగా అప్పటి 49వ డివిజన్ మాజీ కార్పోరేటర్ శ్రీ దోనేపూడి శంకర్ గారు కూడా సదరు వీధికి "కమాల్ వీధి" గా పిలుస్తున్నారనియు మునిసిపల్ రికార్డులలో కూడా పొందుపరచబడియున్నారనియు తెలియచేసియున్నారు. మరియు కార్పోరేషన్ వారు కూడా సదరు రోడ్డుకు సంబంధించిన పనులు చేపట్టేటప్పుడు "కమాల్ స్ట్రీట్" గానే టెండర్లు పిలవటం జరుగుచున్నదనియు ఆ వీధిలో వారి ఆధార్ కార్డులను పరిశీలన చేయగా వారి చిరునామాలో "కమాల్ వీధి" గానే నమోదై ఉన్నదనియు మరియు నగరపాలక సంస్థ ఇంటిపన్నుకు సంబంధించిన డిమాండ్ నోటీసులలో కూడా "కమాల్ స్ట్రీట్" గానే ఉన్నందున పై అంశమును పరిశీలించి తగు నిర్ణయం చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన కార్యాలయపు సూచన చదవటమైనది.

(Rc.G2-117482/19)

83/83- రాష్ట్ర ప్రభుత్వము వారు G.O.Ms.No.287, dt.30-8-18 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థలను మినహాయించి మిగిలిన అన్ని మునిసిపాలిటీలు మరియు నగరపాలక సంస్థలలో మెప్మా విభాగము పరిధిలో ది.31-02-2018 నాటికి పని చేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందికి హ్యూమన్ రిసోర్స్ పాలసీ (HR Polciy) అమలు చేయవలసినదిగా ఇచ్చిన ఉత్తర్వులను G.O.Ms.No.104, dt.7-3-2019 ద్వారా విజయవాడ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థల నందు పనిచేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందికి కూడా ది.1-4-2018 నుండి వర్తింప చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయుచూ విజయవాడ నగరపాలక సంస్థ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థల యందు పని చేయుచున్న వారికి సంబంధిత నగరపాలక సంస్థల నుండి వేతనములు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. G.O.Ms.No.287, dt.30-8-2018 మరియు G.O.Ms.No.104, dt.7-3-2019 ఇందుతో పరిశీలనార్థం జతచేయడమైనది.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ, యు.సి.డి. విభాగము నందు పని చేయుచున్న 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లలో ఒకరిని విధుల నుండి నిలుపుదల చేయగా మిగిలిన 20 మంది ది.31-3-2018 నాటికి పని చేయుచున్నారు. వారందరూ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహించుచున్నారు. అందులో నలుగురు కమ్యూనిటీ ఆర్గనైజర్లకు టెక్నికల్ ఎక్స్పర్ట్స్ గా ప్రమోషన్ కల్పించి వారిని బదిలీ చేసి యున్నారు. HR Policy అమలులో భాగముగా ఈ క్రింది ప్రయోజనములు విజయవాడ నగరపాలక సంస్థ కల్పించవలసియున్నది.

1. ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ.15,000/-లపై ఫిట్ మెంటు క్రింద 30% (4500/-) పెంచుట.
2. పెరిగిన వేతనము అనగా రూ.19,500/-లు (15,000/- + 4,500/-) నందు సగము అనగా రూ.9,750/- లను బేసిక్ గా నిర్ణయించుచూ అందులో 20% స్పెషల్ రెంట్ అలవెన్స్ (SRA) గా చెల్లించుట.
3. GPF క్రింద ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ.15,000/-లపై 12% చెల్లించుట.
4. సంతృప్తికరమైన పని విధానము పద్ధతిపై కాలపరిమితి 5 సంవత్సరములు రెన్యువల్ చేయుట.

పై తెలిపిన ఆర్థిక ప్రయోజనములు కల్పించుచూ ఈ దిగువ విధముగా కమ్యూనిటీ ఆర్గనైజర్లకు నెలకు గౌరవ వేతనము చెల్లించవలసియున్నది.

| *Sl. No.* | *Name of the CO* | *Present Remune-ration* | *Fitment 30%* | *Basic Fixed 50% on (3+4)* | *SRA 20% ON BASIC Rs. 9750/-* | *EPF 12% ON Rs. 15000/-* | *Total* | *Difference* | *Remarks* |
|---|---|---|---|---|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* |
| 1 | B. Swathi | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 2 | B.Subrahmanyam | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 3 | G. Prasad | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 4 | J. Sunitha | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 5 | K. Babu | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 6 | K. Srinivas Rao | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 7 | K. Swaroopa Rani | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 8 | K. Vijaya Bhavani | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 9 | K. Vidya Sagar | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 10 | M. Konda Babu | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 11 | P. Naga Lakshmi | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 12 | R.D.V Kishore | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 13 | R. Lokeswara Rao | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 14 | V. kiranmai | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 15 | Ch.Nagamani | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | Under Suspension |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 16 | D. Jyothi | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | |
| 17 | AVN Suguna | 5500 | 2017 | 9750 | 715 | 0 | 8232 | 2732 | Promoted as TE and relived on 11-4-2018 |
| 18 | K.Radha | 5500 | 2017 | 9750 | 715 | 0 | 8232 | 2732 | Promoted as TE and relived on 11-4-2018 |
| 19 | G.S.Sujatha | 5500 | 2017 | 9750 | 715 | 0 | 8232 | 2732 | Promoted as TE and relived on 11-4-2018 |
| 20 | N.N.V. Kanaka Durga | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 | 8250 | Promoted as TE and relived on 23-7-2018 |
| | | **271500** | **82551** | **195000** | **35295** | **30600** | **419946** | **148446** | |

Sl.No.17, 18, 19ల నందు చూపబడిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు పదోన్నతిపై ది.11-4-2018 నుండి మెప్మా పరిధిలోనికి వెళ్లినందున వారికి HR Policy ప్రయోజనాలు 11 రోజులకు చెల్లించవలసియున్నది. S.No.20 నందు చూపబడిన వారు 23-7-2018 నుండి మెప్మా పరిధిలోనికి వెళ్లినందున వారికి ది.1-4-2018 నుండి ది.23-7-2018 వరకు HR Policy ప్రయోజనాలు చెల్లించవలసియున్నది.

Sl.No.17 to 20 వరకు చూపబడిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు పదోన్నతిపై మెప్మా పరిధిలోనికి వెళ్లినందున మిగిలిన 16 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లకు HR Policy అమలులో భాగంగా సంవత్సరమునకు రూ.15,84,000/-లు (నెలకు రూ.1,32,000/-లు x 12 నెలలు) అధికముగా విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి ఖర్చు చేయవలసి యున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగము నందు పని చేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లకు ది.1-4-2018 నుండి HR Policy అమలు చేయుటకు గాను కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.U3-137147/2009)

84/84- విజయవాడ నగరములో ప్రధానమైన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24x7) అనగా లిట్టర్ ఫ్రీ జోన్ గా చేయుటకు 56 కిలో మీటర్ల యందు పారిశుద్ధ్య పనులను నిర్వహించుటకు 150 మంది వర్కర్లను స్థాయీ సంఘం వారి తీర్మానము 621, తేది.23-01-2019 ననుసరించి శ్రీమతి వి.చంద్రమ్మ కాంట్రాక్టును పొంది ది.06-02-2019 నుండి ది.23-03-2019 వరకు 150 కాంట్రాక్టు వర్కర్లను సప్లై చేసినారు. ఒక వర్కరునకు నెలకు రూ.11,000/-లు చెల్లింపు చొప్పున కాంట్రాక్టు పని నిర్వహించినారు.

సదరు వర్కర్లను సరఫరా చేయుచున్న శ్రీమతి వి.చంద్రమ్మ, కాంట్రాక్టరు యొక్క కాలపరిమితి ది.23-03-2019 నాటికి ముగిసినది. మరియు లిట్టర్ ఫ్రీ సిబ్బంది సేవలు అవసరమైన ఉన్నందున మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ అమలులో ఉన్నందున E-Procurement ద్వారా టెండర్లను ఆహ్వానించుటకు అవకాశము లేనందున పాత కాంట్రాక్టర్ తో పాత నిబంధనల ప్రకారముగా ది.24-03-2019 నుండి ది.31-05-2019 వరకు పనులు నిర్వహించిన దానికి గాను చెల్లించిన మొత్తము 29,57,827 క్రమబద్ధము చేయుటకుగాను, E-Procurement ద్వారా టెండర్లను ఆహ్వానించుటకు సమయము పట్టును. కావున మరియొక్క నెలకు అనగా ది.01-06-2019 నుండి ది.30-06-2019 వరకు పాత కాంట్రాక్టరు ద్వారాసే పాత అగ్రిమెంట్ కండిషన్స్ ప్రకారముగా కాంట్రాక్టు అమౌంట్ చెల్లించుటకు అగు వ్యయము రూ.19,42,800/-లు మంజూరు కొరకు స్థాయీ సంఘం వారి అనుమతి కొరకు ప్రియాంబులు తయారు చేయబడి అధికారులు ఆమోదము కొరకు ఉంచబడి యున్నది.

తదుపరి సదరు లిట్టర్ ఫ్రీ సిబ్బంది సేవలు అవసరమై ఉన్నందున ప్రస్తుతము DWCUA / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక అవుట్ సోర్సింగ్ వర్కరునకు రూ.12,000/-లు మరియు ESI @ 4.75% మరియు EPF @13% మరియు కాంట్రాక్టు కమీషను 5% చొప్పున ది.01-07-2019 నుండి ది.31-03-2020 మరియొక 8 నెలల కాలమునకు క్రింద పట్టికలో చూపబడిన ప్రకారముగా అంచనా వచ్చినది.

| | | | |
|---|---|---|---|
| 150X8X30 | Man days 36000 | @Rs.12,000/- P.M for each contract worker | Rs.1,44,00,000/- |
| Sub total amount Rs. | | | Rs.1,44,00,000/- |
| Add ESI Employer Share @ 4.75% | | | Rs.6,84,000/- |
| Add EPF Employer Share @ 13% | | | Rs.18,72,000/- |
| Provision for contract commission @ 5% | | | Rs.7,20,000/- |
| Total | | | Rs.1,76,76,000/- |

కావున లిట్టర్ ఫ్రీ పారిశుద్ధ్య పనులను ది.01-07-2019 నుండి ది.31-03-2020 వరకు కొనసాగించుటకు గాను, చీఫ్ ఇంజనీర్ గారి ద్వారా E-Procurement టెండర్లు ఆహ్వానించుటకున్ను అందులకు అగు వ్యయము రూ.1,76,76,000/-లు మంజూరు చేయుటకు గాను 2019-2020 బడ్జెట్ నందు రూ.1,80,00,000/-లు చూపబడినదని తెలుపుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-116750/2018)

85/85- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రస్తుతము ఖాళీ అయిన మరియు భవిష్యత్తులో ఖాళీ అగు సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేసుకొనుటకుగాను ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ అసిస్టెంట్ కేడర్ నందలి ప్యానల్ ను కౌన్సిల్ వారి తీర్మానము నెం.419, ది.03-11-2018**ను** నందు ఆమోదించినారు.

| వరుస నెం. | పేరు (సర్వశ్రీ) | పుట్టిన తేది | సీనియర్ అసిస్టెంట్ క్యాడరులో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | యండి. జిక్రియా | 16-02-61 | 12-02-09 AN | OC | SSC<br>Type E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 2 | యం. నిర్మల జ్యోతి | 10-06-64 | 11-05-09 | OC | Intermediate<br>Type E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 3 | పి.వి.ఎస్. రాఘువేంద్ర రావు | 20-08-59 | 12-02-09 AN | OC | B.Com<br>E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 4 | బి. రోజ్ | 13-07-61 | 12-02-09 | SC | BA<br>E & T (H)<br>Shorthand | చార్జెస్ పెండింగ్ లేవు |
| 5 | జి.యం. ప్రశాంతి | 06-05-63 | 25-02-09 | BC-C | Intermediate<br>Type E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 6 | ఎ.యు.బి. శర్మ | 14-08-67 | 25-02-09 | OC | B.Com, M.A. | చార్జెస్ పెండింగ్ లేవు |
| 7 | జి.యస్.యస్. సుశాన్ | 07-04-62 | 25-09-09 | BC-C | B.A. | చార్జెస్ పెండింగ్ లేవు |
| 8 | డి.యస్.యస్.శ్రీనివాస్ | 22-08-67 | 20-05-10 | OC | B.Com, M.A. | చార్జెస్ పెండింగ్ లేవు |
| 9 | పి. సత్యనారాయణ | 11-05-1961 | 12-10-10AN | BC | S.S.C. Type Higher & Lower (E & T) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 10 | టి. నాగేశ్వర రావు | 06.4.74 | 3-12-2010 | ST | B.Com | చార్జెస్ పెండింగ్ లేవు |
| 11 | యన్. కోటేశ్వర రావు | 4.7.65 | 8-2-11 | SC | B.A | చార్జెస్ పెండింగ్ ఉన్నవి. C1-RTI No.3698/14. |
| 12 | యన్.వి.డి.వి. ప్రసాదు | 16.12.60 | 8-2-11 | BC-D | SSC | చార్జెస్ పెండింగ్ లేవు |
| 13 | యం. జాన్ ప్రసాద్ | 4.8.67 | 8-2-11 | SC | B.Com | చార్జెస్ పెండింగ్ ఉన్నవి. C1-143018/2016 E.No.11036 |
| 14 | జి. హెలెన్ | 15-7-68 | 8-2-11 | SC | B.A | చార్జెస్ పెండింగ్ లేవు |
| 15 | యు.యస్.హెచ్. వేణుగోపాల్ | 5-6-70 | 6-4-2011 | OC | Intermediate | చార్జెస్ పెండింగ్ లేవు |
| 16 | వి. ప్రభావతి | 15-5-65 | 13-4-11 AN | OC | B.A | చార్జెస్ పెండింగ్ లేవు |

తదనంతరము శ్రీమతి రోజ్, సీనియర్ అసిస్టెంట్ వారు సీనియర్ అసిస్టెంట్ హోదాలో తను జాయిన్ అయిన తేదీ నుండి సీనియారిటీ పరిగణనలోనికి తీసుకొని (Consequential) సీనియారిటీ ప్రకారము తన పేరును సీనియారిటీ లిస్టు నందు సరియైన స్థానము నందు ఉంచుతూ సవరించవలసినదిగా కోరియున్నారు.

అందుపై ప్యానల్ నందు వరుస నెం.4లో ఉన్న శ్రీమతి బి.రోజ్, సీనియర్ అసిస్టెంట్ వారిని శ్రీ యండి.జిక్రియ వారి ముందుంచుతూ సవరించిన ఈ క్రింది సీనియారిటీ లిస్టును ఆమోదము కొరకు మరియు SC, ST అడక్వసి అమలు చేస్తూ రోష్టరు నెం.43 నుండి పోస్టులు భర్తీ చేయవలసియున్నందున, ప్రస్తుతము ఖాళీగా ఉన్న 9 సూపరింటెండెంట్ పోస్టులు అర్హతలకు అనుగుణముగా భర్తీ చేయుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

| వరుస నెం. | పేరు (సర్వశ్రీ) | పుట్టిన తేది | సీనియర్ అసిస్టెంట్ క్యాడరులో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | బి. రోజ్ | 13-07-61 | 12-02-09 | SC | BA, E & T (H) Shorthand | చార్జెస్ పెండింగ్ లేవు |
| 2 | యండి. జిక్రియా | 16-02-61 | 12-02-09 AN | OC | SSC Type E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 3 | యం. నిర్మల జ్యోతి | 10-06-64 | 11-05-09 | OC | Intermediate Type E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 4 | పి.వి.ఎస్. రాఘవేంద్ర రావు | 20-08-59 | 12-02-09 AN | OC | B.Com E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 5 | జి.యం. ప్రశాంతి | 06-05-63 | 25-02-09 | BC-C | Intermediate Type E & T (H) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 6 | ఎ.యు.బి. శర్మ | 14-08-67 | 25-02-09 | OC | B.Com, M.A. | చార్జెస్ పెండింగ్ లేవు |
| 7 | జి.యస్.యస్. సుశాన్ | 07-04-62 | 25-09-09 | BC-C | B.A. | చార్జెస్ పెండింగ్ లేవు |
| 8 | డి.యస్.యస్.శ్రీనివాస్ | 22-08-67 | 20-05-10 | OC | B.Com, M.A. | చార్జెస్ పెండింగ్ లేవు |
| 9 | పి. సత్యానారాయణ | 11-05-1961 | 12-10-10AN | BC | S.S.C. Type Higher & Lower (E & T) | చార్జెస్ పెండింగ్ లేవు |
| 10 | టి. నాగేశ్వర రావు | 06.4.74 | 3-12-2010 | ST | B.Com | చార్జెస్ పెండింగ్ లేవు |
| 11 | యన్. కోటేశ్వర రావు | 4.7.65 | 8-2-11 | SC | B.A | చార్జెస్ పెండింగ్ ఉన్నవి. C1-RTI No.3698/14. |
| 12 | యన్.వి.డి.వి. ప్రసాదు | 16.12.60 | 8-2-11 | BC-D | SSC | చార్జెస్ పెండింగ్ లేవు |
| 13 | యం. జాన్ ప్రసాద్ | 4.8.67 | 8-2-11 | SC | B.Com | చార్జెస్ పెండింగ్ ఉన్నవి. C1-143018/2016 E.No.11036 |
| 14 | జి. హెలెన్ | 15-7-68 | 8-2-11 | SC | B.A | చార్జెస్ పెండింగ్ లేవు |
| 15 | యు.యస్.హెచ్. వేణుగోపాల్ | 5-6-70 | 6-4-2011 | OC | Intermediate | చార్జెస్ పెండింగ్ లేవు |
| 16 | వి. ప్రభావతి | 15-5-65 | 13-4-11 AN | OC | B.A | చార్జెస్ పెండింగ్ లేవు |

(C1-38970-93 E.No.-15516)

86/86- విజయవాడ నగరమును సుందరీకరణ చేయుటలో భాగముగా నగరము నందు వివిధ ప్రదేశములలో ఏర్పాటు చేయబడిన హోర్డింగులు మరియు ప్రకటనల బోర్డు మరియు బ్యానర్లను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయుటకు గాను స్ట్రీట్ ఫర్నీచర్ ప్రాజెక్టును చేపట్టుటకు DPR తయారీకి RFP పిలవగా M/s. CHUOSENKO India Pvt. Ltd., Gurgaon వారు lowest bidder అయినందున కౌన్సిల్ వారి తీర్మానము నెం.342, ది.29.01.2016 నందు ఆమోదించిన పిదప LoA ఇవ్వడమైనది. తదుపరి M/s. CHUOSENKO India Pvt. Ltd., Gurgaon వారిచే తయారు చేయబడిన DPR ను అమలులో పెట్టుటకు Rc.CE-111062/2018, Dt.13-04-2018న EOI పిలుచుట జరిగినది. దిన పత్రికలలో టెండరు ప్రకటన ఇచ్చిన దానికి స్పందనగా ఐదుగురు (5) టెండరుదారులు పాల్గొనుట జరిగినది.

పిదప, వారి అర్హతను పరిశీలించగా ముగ్గురు (3) టెండరుదారులు మాత్రమే అర్హత కలిగి యున్నారు. వారికి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (RFP) ను ఇచ్చి ది:07-08-2018న మెస్సర్స్ ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ మరియు మెస్సర్స్ యుని యాడ్స్, విజయవాడ వారి టెండర్లను స్వీకరించుట జరిగినది.

RFP ప్రకారము టెండర్ల అర్హతను 70:30 ప్రకారము QCBS పద్ధతిలో ఎవాల్యేషన్ చేయుట జరిగినది. అందున మెస్సర్స్ ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారు ఇరువురిలో అధికముగా రూ.2,52,00,000/- లను కోట్ చేసినారు. ఈ ఎవాల్యేషన్ పద్ధతిని అంతయు ఈ పని పర్యవేక్షించుట కోసం నియమించిన కన్సల్టెన్సీ M/s. ChuoSenko Advertising India Pvt. Ltd., Gurgaon, Haryana వారు కూడా పరిశీలించియున్నారు. దీని ప్రకారము M/s. ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారికి Rc.CE-111062/2018, ది.30-08-2018 ద్వారా LoA మరియు అగ్రిమెంట్ No.CE-27/2018-19, ది.27-09-2018 ద్వారా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగినది.

పైన పేర్కొన్న అగ్రిమెంట్ ప్రకారము 511 యూనిట్లు అనగా బస్సు 'Q' షెల్టర్స్, డస్ట్ బిన్స్, కియాక్స్, పబ్లిక్ యుటిలిటీ, పోలీస్ బూత్లు, బెంచెస్ సంవత్సర కాలపరిమితిలో రూ.30.00 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయవలసియున్నది. రూ.2.52 కోట్ల మొత్తమును సంవత్సరమునకు రెవెన్యూ వాటాగా చెల్లించుచూ ప్రతి సంవత్సరము 5% హెచ్చుదలతో 10 సంవత్సరముల కాలము చెల్లించవలెను. వారు కోరిన యెడల అదనముగా 5 సంవత్సరముల కాలము పొడిగింపునకు అవకాశము కలదు.

ప్రస్తుతము బందరు రోడ్డులోని పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి బెంజ్ సర్కిల్ వరకు మరియు బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు జంక్షన్ వరకు 36 బస్ షెల్టర్స్ నిర్మాణము జరుగుచున్నది.

పై విషయమునంతయు సమాచారము నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి. సిఇ-111062/2018)

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

87/87- 47వ డివిజన్ లోని సత్యనారాయణపురంలో గల అంతిమయాత్ర భవనమును ఉచిత నిర్వహణ నిమిత్తం సత్య హరిశ్చంద్ర చారిటబుల్ ట్రస్టుకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి, 11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

88/88- 11వ డివిజన్ లో ఉన్న ఎలక్ట్రిసిటీ కాలనీలో ఈ క్రింది పేర్కొనబడిన రోడ్లకు గతంలో పేర్లు లేనందున అక్కడ ప్రజలు కాలనీ వారు అనుమతించియున్నారు.

1) 7వ రోడ్డునకు "ఎం.వి.కృష్ణా రావు గారు రోడ్డు"
(డోర్ నెం.74-12/9-6 టు 74-12/5-4)
2) 5వ రోడ్డునకు "నల్లూరి కాశీ విశ్వేశ్వర రావు గారు రోడ్డు"
(డోర్ నెం.74-12/3-25 టు 74-12/5-4)
3) 8వ రోడ్డునకు "నల్లూరు చక్రధరరావు గారు రోడ్డు"
(డోర్ నెం.74-12/4-5 టు 74-12/6-8)

ఎం.వి.కృష్ణా రావు గారు కాలనీలో చాలా అభివృద్ధి పనులు చేసియున్నారు. స్వయముగా సొంత ఖర్చులతో 100 మొక్కలు నాటి నీరు పోసి పెంచియున్నారు. వర్మి కంపోస్ట్ కు చుట్టూ 30 అశోక్ మొక్కలు పెట్టి వాయు కాలుష్యమును నివారించుట జరిగినది. ఇలా చాలా మంచి కార్యక్రమాలు చేయటం వలన ప్రజలు వారి పేరు నామకరణం చేయవలసినదిగా కోరియున్నారు.

నల్లూరి కాశీ విశ్వేశ్వర రావు గారు విజయవాడ వాస్తవ్యులు ఎలక్ట్రిసిటీ కాలనీ స్థాపించినప్పటి నుంచి ఈ కాలనీ వాసులు కోరినందున ప్రెసిడెంటుగా చేస్తున్నారు. మరియు కాలనీలో దైవ కార్యక్రమాలు అభివృద్ధి పనులకు సహకరిస్తూ తన సొంత స్థలమును 5వ రోడ్డునకు ఇచ్చియున్నారు. కావున, ప్రజలు కాలనీ పెద్దలు వారి యొక్క పేర్లను పెట్టుటకు అనుమతి ఇప్పించవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

89/89- 53వ డివిజన్ కు కార్పోరేషన్ బడ్జెట్ రూ.30 లక్షలు కేటాయించినారు. అందులో 3 రోడ్లు BT Roads వేయించమని సంబంధిత అధికారులకు Letters ఇవ్వడమైనది. Estimation కూడా వేయడం జరిగినది. ఆ రోడ్లు త్వరగా వేయించగలరు.

90/90- 53వ డివిజన్ లో రామకృష్ణాపురంలో నెమలికంటి సీతాదేవి రోడ్డు BT రోడ్డుకు రూ.10 లక్షలు మంజూరు చేసి టెండర్లు పిలిచి Work Order ది.30-06-2018 లో ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ రోడ్డు వేయలేదు. కనుక, వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకుని రోడ్డు వేయించగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

91/91- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా 010 పద్దు క్రింద జీతములు చెల్లించుటకు ఉత్తర్వులు మంజూరు చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు నగరపాలక సంస్థ ఉద్యోగుల చిరకాల కోరికైన ట్రెజరీ ద్వారా 010 పద్దు క్రింద జీతాలు పొందుటకు నగర మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు ఎనలేని కృషి చేసి, సాధించిన వారికి నగరపాలక సంస్థ తరపున మరియు గౌరవ సభ్యులు అందరి తరపున ధన్యవాదాలు తెలియచేయుటకు తీర్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

92/92- 34వ డివిజన్ నందు శానిటరీ కార్యాలయము లేదు. అది ప్రస్తుతము షేక్ రాజా హాస్పిటల్ ఆవరణలో నడుపుచున్నారు. పితాని అప్పలస్వామి సందు ఆనుకొని ఉన్న శ్రీ తేలప్రోలు రాజా హై స్కూల్ ఉన్న గోడకు ఆనుకొని శానిటరీ కార్యాలయము ఏర్పాటుకు షెడ్ నిర్మాణము చేసినట్లయితే డివిజన్ శానిటేషన్ వారికీ, ప్రజలకూ ఉపయోగపడుతుందని ప్రతిపాదించుచున్నాను.

93/93- 34వ డివిజన్ లోని 9-31-14 రాయన చిట్టిబాబు వీధిలోని 64 చ.గ.లు ఖాళీ స్థలం గతంలో ఆక్రమణలకు గురి అవుతుందని తెలిసి 02-12-2017వ తేదీన టౌన్ ప్లానింగ్ సర్వేయర్ గారిచే సర్వే చేయించినారు. NTS No.373 గా అది 64 చ.గ.లు ధృవీకరించి ఆ స్థలమును నగరపాలక సంస్థకు చెందినదిగా అప్పటి VRO మల్లిఖార్జున రావు, TPS మురళీ గారు మరియు నా సమక్షములో ఆ స్థలములో బోర్డు ఏర్పాటు చేయటం జరిగినది. ఈ నెల 12వ తేదీన ఈ 64 చ.గ. ల స్థలం ఆక్రమణలకు గురి అవుతుందని ఈనాడు పేపరులో కధనం రాగా దానిపై VRO స్పందించి తీసివేసిన బోర్డును అదే ప్రదేశములో బోర్డును ఏర్పాటు చేసి ఈ స్థలమును ఎవరు ఆక్రమించినా శిక్షార్హులు అనీ, ఇది ప్రభుత్వం వారి స్థలం అనీ బోర్డు ఏర్పాటు చేశారు. కావున తక్షణమే ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి ఇతరులకు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

94/94- 2వ డివిజన్ లోని గురునానక్ రోడ్డు నుండి కరెన్సీనగర్ వరకు హై టెన్షన్ వైర్లు క్రింద వేయబడిన 80'-0" వెడల్పు రోడ్డునకు స్వర్గీయ శ్రీ నందమూరి హరికృష్ణ గారి పేరు పెట్టుటకు అన్ని కాలనీల వారు అంగీకరించినారు. శ్రీ హరికృష్ణ గారు రాష్ట్ర రవాణా శాఖామాత్యులుగా సేవలు అందించినారు. రాజ్యసభ సభ్యునిగా 2008 నుండి 2013 వరకు పనిచేసి యున్నారు. కాబట్టి వీరి పేరు ఆ రోడ్డుకు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

95/95- సత్యనారాయణపురం నందు గల ఆంధ్రరత్న మునిసిపల్ పార్కు నందు సత్యనారాయణపురం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు దాదాపుగా 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి షటిల్ కోర్టు, అదేవిధముగా సుందరీకరణ చేసి పార్కు అభివృద్ధికి కృషి చేశారు. ఆ పార్కును ఇంకా

ఎంతో అభివృద్ధి చేయటానికి సత్యనారాయణపురం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఆసక్తిగా ఉన్నారు. కావున ఆంధ్రరత్న మునిసిపల్ పార్కును దత్తత ఇచ్చి ఆ పార్కు అభివృద్ధికి సహకరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

96/96- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించుచున్న స్విమ్మింగ్ పూల్స్, షటిల్ కోర్ట్స్, జిమ్ లలో కార్పొరేటర్స్ అందరికీ Life Membership ఇవ్వవలసినది. ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను. కార్పొరేషన్ అనుమతికి లోబడి రుసుము నిర్ణయించి చెల్లించే విధంగా అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

97/97- ఈ సంవత్సరం బడ్జెట్ (అనగా 2019-20) నందు 59 మంది కార్పోరేటర్లకు సంబంధించి కేటాయించిన 30 లక్షల రూపాయల పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

98/98- స్థానిక 48వ డివిజన్ నందు SC ST నిధుల క్రింద గతంలో శాంక్షన్ చేయబడిన వర్కులు ఇంతవరకు ప్రారంభం కాలేదు. యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించవలెనని ప్రతిపాదించడమైనది.

99/99- రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని అన్ని కాలువలు out fall drain లలో silt remove చేయు దిశగా యుద్ధప్రాతిపదికన పనులు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

100/100- VMC కౌన్సిల్ హాల్ నందు గౌరవనీయులు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి చిత్రపటం మరియు నవయువ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి చిత్ర పటాలు యుద్ధప్రాతిపదికన పెట్టించవలసినదిగా తీర్మానిస్తూ ప్రతిపాదించడమైనది.

101/101- ఇటీవల మరణించిన మాజీ కార్పోరేటర్ శ్రీ కోపెల ఆశీర్వాదం గారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయుటలో విజయవాడ కార్పోరేటర్లుగా మన అందరి సహకారం ఉండాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

102/102- ఈ రాష్ట్ర నవయువ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికుల కష్టాలకు check పెడుతూ రూ.12,000/-లు నుండి రూ.18,000/-లకు వేతనాలు పెంచినందున వారికి VMC Council ద్వారా అభినందనలు తెలుపుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

103/103- నగర పరిధిలోని 59 డివిజన్ లలో పెన్షన్లు ఇచ్చుటకు సౌకర్యంగా లేని డివిజన్ లలో ప్రజలు ఇబ్బంది పడకుండా టెంట్, చైర్స్ మరియు వాటర్ సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

104/104- ఇటీవల 2016లో PH వర్కర్లుగా జాయిన్ అయి Deputation మీద ఆఫీసులలో, స్కూళ్ళల్లో పని చేయుచున్న disabled వర్కర్లను వెనక్కి రమ్మని ఫీల్డు వర్కు చేయమని అనడం భావ్యం కాదు. ప్రస్తుతము పని చేయుచున్న చోట యధావిధిగా పనిచేయించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

105/105- 34వ డివిజన్ లో పేద ప్రజలకు సర్వే అయిపోయి శాంక్షన్ కూడా అయింది. 4B లు ఇచ్చి పత్రాలను తీసుకున్నారు. పేద ప్రజలందరికీ మరియు ఇళ్ళు లేని వారికి బాండ్స్ ను దయచేసి ఒక వారం రోజులలో ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

106/106- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట మరియు కంసాలీపేటలో పేద ప్రజలందరికీ సర్వే అయిపోయింది. శాంక్షన్ కూడా అయింది. 4B లు ఇచ్చి పత్రాలను తీసుకున్నారు. 4B లు శాంక్షన్ అయ్యి కూడా బాండ్స్ ను ఇవ్వలేదని బాధపడుతున్నారు. దయచేసి 4B లు శాంక్షన్ అయినవాళ్ళందరికీ బాండ్స్ ను ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కాకు మల్లికార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

107/107- 44వ డివిజన్ లో పేద ప్రజలకు రిక్షా బండ్లు, ఇస్త్రీ పెట్టె, తోపుడు బండ్లు, రోడ్ల ప్రక్క చెట్లు నాటి వాటికి ట్రీ గార్డ్స్ అమరికలో పూర్తిగా తన సొంత నిధులనిచ్చి ప్రజలకు నిరంతరం సేవ చేయుచున్న కాకు కొండయ్య గారి పేరును BRTS రోడ్డు అనుకొని యున్న సిమెంట్ రోడ్డుకు కాకు కొండయ్య గారి పేరును నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

108/108- విజయవాడ సత్యనారాయణపురం నందు హనుమాన్ వీధి, NRP రోడ్డు కలిసేటటువంటి 4 రోడ్ల సెంటర్ కి ఛత్రపతి శివాజీ సెంటర్ గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

109/109- NRP రోడ్డు, BRTS రోడ్డు మధ్యనున్నటువంటి సర్కిల్ కి ఆది శంకరాచార్య సర్కిల్ గా పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

110/110- 46వ డివిజన్ నందు పని చేయుచున్న శానిటరీ సిబ్బంది సరిపోవటం లేదు. ఎంతోకాలంగా కొంతమందిని అనగా 5 గురిని అయినా పెంచమని కోరటం జరుగుచున్నది. కావున సత్వరమే పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

111/111- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల మునిసిపల్ వేస్ట్ ద్వారా బయో గ్యాస్ తయారు చేసే ప్లాంటును నగరపాలక సంస్థ గానీ ప్రైవేటు వ్యక్తుల ద్వారా గానీ నిర్మించినట్లైతే ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. కావున దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

112/112- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ శానిటరీ డివిజన్ లలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుచున్న DWCUA / CMEY వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన G.O.Ms.No.151 Finacne (HR1-Planning & Policy) Dept., dt.08-08-2016 మరియు G.O.Rt.No.885, dt.17-09-2018 ప్రకారము వేతనాలు నెలకు రూ.11,000/- ల నుండి రూ.12,000/-లు చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు. సదరు డిఫరెన్స్ వేతనాల ఎరియర్స్ తేది.04-07-2017 నుండి డిసెంబర్-2018 వరకు చెల్లించుటకు Roc.No.12033/16/2018-M3, Dt.05-06-2019న సర్క్యులర్ జారీచేసి యున్నారు.

సదరు సర్క్యులర్ Roc.No.12033/16/2018-M3, Dt.05-06-2019 ననుసరించి నగరపాలక సంస్థ వివిధ శానిటేషన్, పారిశుద్ధ్య కార్మికుల డిఫరెన్స్ వేతనాల ఎరియర్స్ వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

113/113- స్థానిక 48వ డివిజన్ లో బాప్టిస్ట్ పాలెం కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్ ను కళ్యాణమండపంగా ప్రజలకు ఉపయోగపడే విధముగా నా పీరియడ్ లో రూపు దిద్దుకోవటం చాలా సంతోషం. అయితే ఈ ఫస్ట్ ఫ్లోర్ కు డా. శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి VMC కళ్యాణమండపముగా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

114/114- విజయవాడ స్వర్గపురి ఎలక్ట్రికల్ క్రిమిటోరియం అభివృద్ధి కొరకు నగరపాలక సంస్థ గౌరవ కార్పోరేటర్లు అందరూ వారికి కేటాయించబడిన 2018-2019 బడ్జెట్ నిధుల నుండి రూ.66 లక్షలు స్వర్గపురి అభివృద్ధి నిమిత్తము కేటాయించినట్లు అంగీకారము తెలియజేస్తూ వారి లేఖల ద్వారా ధృవీకరించడం జరిగినది. కావున కృష్ణలంక స్వర్గపురి అభివృద్ధి నిమిత్తము ఆ "రూ.66 లక్షలు" నిధులతో అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పాల ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

115/115- 18వ డివిజన్ నందు గల నగరపాలక సంస్థ స్కూల్ అయినటువంటి బోయపాటి శివరామకృష్ణయ్య స్కూల్ నందు టీచర్స్ మరియు స్వీపర్స్ లేని కారణంగా పిల్లలు బాగా ఇబ్బంది పడుచున్నారు. కావున తగిన టీచర్స్ ను మరియు స్వీపర్స్ ను నియమించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

116/116- 9వ డివిజన్ నందు గల ఫన్ టైమ్స్ క్లబ్ నందు ప్రియతమ నేత కీ.శే. డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి గారి విగ్రహం పెట్టుటకు కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

117/117- మా 21వ డివిజన్ లోని 2018-19 కార్పోరేటరు బడ్జెట్ పనులు మరియు 2019-20 బడ్జెట్ పనులు పూర్తి కాలేదు. నిధులు కేటాయించలేదు. కావున మా పదవీ కాలం వచ్చే నెల 2వ తేదీతో ముగుస్తున్నది కావున వెంటనే నిధులు కేటాయించి అసంపూర్తి పనులను వెంటనే చేయాలని ముఖ్యంగా మా డివిజన్ లో నా బడ్జెట్ CC రోడ్లకు నేను కేటాయించటం జరిగింది. ఈ రోడ్లు వెంటనే పనులు ప్రారంభించాలి. టెండర్స్ కూడా పిలిచినారు. (Tender's stage) కాంట్రాక్టర్లు టెండరు వేసి ఉన్నారు. కావున CC రోడ్లు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

118/118- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగము నందు పని చేయుచున్న ఈ గైరు హాజరు అయిన PH వర్కర్స్ ను వెంటనే పనిలోకి తీసుకోవలసినదిగా కోరుచూ లిస్టు జతపరచుచున్నాను.

**క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి నుండి కౌన్సిల్ వారికి రిఫర్ చేయబడిన అంశములు**

***

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.3, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

119/119- 18వ డివిజన్ నందు గల ఉడ్ పేట నందు డోర్ నెం.36-7-16, 36-8-25, 36-8-15, 36-8-11, 36-8-26, 36-8-25/1 ఈ నెంబర్లు గల వీధికి “దాసరి సుందర రావు వీధి” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానిక ప్రాంత వాసులు ఆ పేరుతో అంగీకారం తెల్పుతూ ఇచ్చిన లేఖను జతపరుచుచున్నాను.

**శ్రీ బొప్పన భవకుమార్, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.4, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

120/120- 3వ డివిజన్ నందు గల గుణదల యందు ఉన్న చిన్న రైస్ మిల్ రోడ్డునకు శ్రీ భగవంతరావు వీధిగా నామకరణం చేయుటకు స్థానికులు కోరియున్నారు. వారి సంతకాలతో ఉన్నటువంటి లేఖను జత చేయడం జరిగినది. కావున ఆ రోడ్డుకు “శ్రీ భగవంతరావు వీధి” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.5, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

121/121- 24వ డివిజన్ నందు గల స్వర్గపురిలో అభివృద్ధి కొరకు కార్పోరేటర్ల బడ్జెట్ నుండి "రూ.66 లక్షలు" కేటాయించడం జరిగినది. కావున స్వర్గపురి నందు కట్టెల ప్రాంగణమునకు గౌరవ నగర మేయరు గారైన కోనేరు "శ్రీధర్ గారి ప్రాంగణము" గా నామకరణం చేయుటకు ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.6, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

122/122- 24వ డివిజన్ నందు గల స్వర్గపురి నందు మహిళల విశ్రాంతి గదికి ఫ్యాన్లు, కుర్చీలు పెయింటింగ్స్ వేయించినందున ఆ విశ్రాంతి గదికి "చందన జయలక్ష్మి మహిళా విశ్రాంతి గది" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.7, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

123/123- 76-10-8/3 నుండి 76-10-9 వరకు మధ్య గల రోడ్డును "యామల అంకయ్య వీధి" గా పిలుస్తున్నారు. భవానీపురం పరిధిలోని గాంధీ బొమ్మ రోడ్డు నుండి ఎడమ వైపున రెండవ రోడ్డునకు "యామల అంకయ్య వీధి" గా నామకరణం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

ఈ లెటర్ తో పాటు స్థానికుల సంతకాలతో కూడిన పత్రాన్ని జతపరుస్తున్నాను.

**శ్రీ కాకు మల్లికార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.8, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

124/124- 44వ డివిజన్ నందు గులాబీతోట అన్నా క్యాంటీన్, కాపు భవనం నుండి BRTS రోడ్డు లోని చర్చి వరకు గల పార్కుకు ఆ ప్రాంతం అంతా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా పిచ్చి మొక్కలతో అసహ్యంగా ఉన్నది. దీనిని సుందరీకరించాలని అనేక మంది ఆ ప్రాంత ప్రజల మనోగతాన్ని గౌరవిస్తూ షుమారు 3 కోట్ల రూపాయలతో వాకింగ్ ట్రాక్స్, ఉద్యానవనం, ఆట స్థలాలతో సుందరంగా నిర్మిస్తున్న పార్కుకు విశేష కృషి చేసిన MLA శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు కృషికి జ్ఞాపకంగా వారి పేరున "బోండా ఉమా మహేశ్వరరావు పార్కు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బుగత ఉమా మహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.9, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

125/125- 56వ డివిజన్ లోని N.Block దగ్గర GNR Towers గల రోడ్డుకు "GNR Street" గా పేరు పెట్టుటకు అక్కడి ప్రజలు అందరు కోరుచున్నారు. వారి సంతకాలను ఇందుతో ఉంచడమైనది. కావున ఆ రోడ్డుకు "జి.ఎన్.ఆర్. వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.10, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

126/126- 15వ డివిజన్ లోని రవి పబ్లిషర్స్ (రాణీగారితోట) కు ప్రక్కన గల నగరపాలక సంస్థ స్థలములో రూ.50 లక్షలతో నిర్మించబోయే (G+1) భవనం గ్రౌండ్ ఫ్లోర్ కు "విశ్వకవి రవీంద్రనాధ్ ఠాగూర్ గ్రంధాలయం" గా పేరును మరియు మొదటి అంతస్థుకు "కోడి రామమూర్తి నాయుడు వ్యాయామశాల" పేరును నామకరణం చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.11, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

127/127- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు ఆమోదం పొందిన వీధి పేర్లు, కార్పోరేషన్ భవనాలు, పార్కు పేర్లు తదితర ప్రాంతాల్లో కార్పోరేషన్ ద్వారా అమోదించబడిన పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.12, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

128/128- 13వ డివిజన్ లో పటమట లంక పెద్ద రోడ్డు, పెద్ద రామాలయం దగ్గర నుండి నేషనల్ హైవే రోడ్డు వరకు పటమటలంక మెయిన్ రోడ్డుకు "నందమూరి తారక రామారావు" గారి పేరును పెట్టుటకు అక్కడి ప్రజలు కోరుచున్నారు. కావున వారి పేరును పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.20, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

129/129- 49వ డివిజన్ లో పాత రాజరాజేశ్వరీ పేటలో డోర్ నెం.19-14-26 నుండి 19-14/1-104A-1 వరకు గల ఈ రోడ్డుకు స్థానిక ప్రజల కోరిక మేరకు "సాయిబాబా గుడి రోడ్డు" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానిక ప్రజల సంతకాలతో కూడిన లేఖను జతపరుచుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.21, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

130/130- 49వ డివిజన్ లో పాత రాజరాజేశ్వరీ పేట, ర్యాంపు డౌన్ లో రెండవ సందుకి "కీ.శే. బాబూసింగ్" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానిక ప్రజల సంతకాలతో కూడిన లేఖను జతపరుచుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.23, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

131/131- కె.ఎల్.రావు పార్కుకు పోవు రోడ్డు మరియు సిండికేట్ బ్యాంకు కాలనీ 4వ రోడ్డుకు "గుర్రం వారి వీధి" గా పేరు పెట్టుటకు ప్రతిపాదన. డోర్ నెంబర్లు: ప్రసాద్ = 5-9-35, రాజు = 5-9-36, AVN మోహన్ రావు = ప్లాట్ నెం.55, దుర్గా ప్రసాద్ = 57, ముత్త శ్రీను = 59, వినోద్ = 61, సన్నిధి నరసింహారావు = 64, పెంటి నాగరాజు = 63, JP కుమార్ = 65, రత్నం = 66 గల డోర్ నెంబర్లు ఉన్న వీధికి పై పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానిక ప్రజల సంతకాలతో కూడిన లేఖను జతపరుచుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.24, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

132/132- అంబేద్కర్ నగర్ మరియు రాజీవ్ శర్మ నగర్ పోవుటకు ఉన్న రోడ్డుకు "గుర్రం కనకదుర్గ వీధి" గా పేరు పెట్టుటకు ప్రతిపాదన. స్థానిక ప్రజలు: డోర్ నెంబర్లు: G. వేణు = 5-7/9-54, 5-7/8-53, 5-5-10/28, 5-6-7/8-19, 5-6-7/8-99, 5-6-59/27, 5-7/8-99A, 5-7/8-99/4, 5-7/8-98/1, 5-7/8-56/99/4A, 5-7/9-52, 5-9/6-58, 5-7/10-52, 5-9/6-58, 5-7/10-52, 5-7/8-56/99/4B, 5-7/8-99/B వరకు ఉన్న ఈ వీధికి ఇంతవరకు పేరు లేకపోవుట వలన ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. కావున, "గుర్రం కనకదుర్గ వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానిక ప్రజల సంతకాలతో కూడిన లేఖను జతపరుచుచున్నాను.

**శ్రీమతి పైడి తులసి, 58వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.25, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

133/133- 58వ డివిజన్ లో రాజీవ్ నగర్ కట్ట ప్రాంతములో నాలుగు రోడ్ల సెంటర్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని సెంటర్ వద్ద విగ్రహం పెట్టుటకు ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీకి ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.26, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

134/134- 8వ డివిజన్ యందు డోర్ నెం.60-12-8, 60-13-6, 60-14-11, 60-16-17/A, 60-26-1, 60-27-3/5 డోర్ నెంబర్లు గల రోడ్డుకు ఇప్పటివరకు ఎటువంటి పేరు అధికారయుతముగా లేదు. కావున, సదరు రోడ్డు (మోడరన్ సూపర్ మార్కెట్ ప్రక్కన గల) AS రామారావు రోడ్డు నుండి నవోదయ కాలనీ, బ్యాంకు కాలనీ నెం.I, బ్యాంకు కాలనీ నెం.II లు మీదుగా గాయత్రీ నగర్ లో గల వాసిరెడ్డి శివరామకృష్ణయ్య రోడ్డును కలుపు రోడ్డుకు ప్రముఖ ఆడిటర్, ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేసినటువంటి కలగర నాగబాబు గారి పేరు మీదుగా "కలగర నాగబాబు వీధి" గా నామకరణం చేయుటకు అవసరమగు తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఛైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.28, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

135/135- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో 2014 నుండి 2019 వరకు జరిగిన ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ లోను మరియు ఆమోదించిన పేర్లను కార్పోరేషన్ వారి నిధులతో బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఛైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.29, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

136/136- 28వ డివిజన్ పరిధిలోని శివాలయం సెంటర్ గా పిలువబడే ప్రాంతాన్ని మన కార్పోరేషన్ రికార్డులలో కూడా "శివాలయం సెంటర్" గా నామకరణం చేయాలని కోరుచున్నాము.

**శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.30, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

137/137- 57వ డివిజన్ పరిధిలోని డోర్ నెం.77-220-12 నుండి 77-218-1 వరకు గల వీధికి ఎటువంటి వీధి పేరు లేదు. కావున ఈ వీధికి "విస్రం జాన్ వీధి" గా నామకరణం చేయాలని కోరుతున్నాను.

**శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.32, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

138/138- స్థానిక 16వ డివిజన్ నందు గల రాణీగారితోట మల్లెల తిరుపతమ్మ రైతు బజారు నందు SC, ST ఫండ్స్ తో కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుచున్నది. ఆ కమ్యూనిటీ హాలుకు "డా. బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.33, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

139/139- 28వ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డుకు డోర్ నెం.76-1-179 నుండి 76-1-133 వరకు మరియు 76-1-101 నుండి 76-1-126 మధ్యలో గల రోడ్డుకు స్థానిక TDP డివిజన్ అధ్యక్షులు కీ.శే. శ్రీ బోజెడ్ల సుధాకర్ గారు ఆ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి మేలు చేసే వ్యక్తి. ప్రజాసేవలో ఉండగా ఈ మధ్యనే మరణించినారు. కావున ఆ రోడ్డుకు "బోజెడ్ల సుధాకరరావు రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ లేఖపై స్థానికులు సంతకములు చేసియున్నారు.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.34, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

140/140- 28వ డివిజన్ పరిధిలోని PRK బిల్డింగ్ బ్యాక్ సైడ్ గల రెండవ రోడ్డు డోర్ నెం.76-6-84 నుండి 76-6-14A మధ్య గల రోడ్డుకు "అన్నాబత్తిన వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ లేఖపై స్థానికులు సంతకములు చేసియున్నారు.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.35, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

141/141- 28వ డివిజన్ పరిధిలోని ప్రియదర్శినీ కాలనీలో మొదటి క్రాస్ రోడ్డు డోర్ నెం. 76-14-217 నుండి 76-14-222 వరకు గల రోడ్డుకు "కీ.శే. వంగా సుబ్బారావు రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ లేఖపై స్థానికులు సంతకములు చేసియున్నారు.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.36, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

142/142- 2వ డివిజన్ కరెన్సీ నగర్ లోని పంట కాలువ సరిహద్దు మీద గల 60 అడుగుల రోడ్డులో గల 7th క్రాస్ రోడ్డుకు "పాతూరి రామారావు రోడ్డు" గా నామకరణం చేయుటకు కాలనీ వారు అంగీకరించినారు. కావున, పై తెల్పిన పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.37, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

143/143- 28వ డివిజన్ పరిధి స్వాతి రోడ్డు లోని హౌసింగ్ బోర్డు కాలనీలో కుండల బజార్ రోడ్డులో గల పార్కుకు స్థానిక పెద్దల సూచనతో "భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి పార్కు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.38, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

144/144- 13వ డివిజన్ పరిధిలోని పటమటలంక నేతాజీ వీధిలో నుండి కేశవా టవర్స్ కు వెళ్ళు వీధికి ఎటువంటి పేరు లేనందున, ఆ వీధికి "భగత్ సింగ్ రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.39, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

145/145- 27వ డివిజన్ లోని మసీదు రోడ్డు నుండి కృష్ణా నదికి వెళ్ళే నాలుగు రోడ్ల జంక్షన్ కు "షేక్ కరీముల్లా వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.40, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

146/146- 27వ డివిజన్ లోని హై వే రోడ్డు నుండి లోపలికి వెళ్ళే రోడ్డు మీనా మార్బుల్ ప్రక్క రోడ్డుకు "షేక్ ఫరీద్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.41, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

147/147- 54వ డివిజన్ లోని అజిత్ సింగ్ నగర్ ప్రాంతములో గల డోర్ నెం.43-8-20 నుండి ఎక్సెల్ ప్లాంటు చివరి వరకు ఉన్న రోడ్డుకు ఆ ప్రాంత నివాసి ప్రజా సేవకులు "కీ.శే. డాక్టర్ మద్దాల వెంకటేశ్వర రావు రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ఈ లేఖతో పాటు స్థానికుల సంతకములతో కూడిన లేఖ జతచేసి యున్నారు.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.42, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

148/148- 27వ డివిజన్ పరిధిలో గతంలో బార్ ఉన్నందువలన డాల్ఫిన్ బారు రోడ్డుగా పిలిచేవారు. కావున స్థానికుల అభ్యర్ధన మేరకు స్థానిక కార్పోరేటర్ సూచన మేరకు "లంక అవధాని వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.43, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

149/149- 46వ డివిజన్ పరిధిలోని దుర్గా సూపర్ బజార్ సెంటర్ గా పిలువబడే ప్రాంతాన్ని నగరపాలక సంస్థ రికార్డులలో అధికారికంగా "శ్రీ దుర్గా సూపర్ బజార్ సెంటర్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.44, తేది.10-06-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

150/150- 28వ డివిజన్ పరిధిలోని పోలీస్ కాలనీ లోని డోర్ నెం.76-14-254 నుండి 76-14-154 వరకు, 76-14-54 నుండి 76-14-157 వరకు మధ్య గల రోడ్డుకు "పొలసాని వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.22-06-2019 శనివారం ఉదయం గం.10.30 ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణారావు,
   డిప్యూటీ మేయరు
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని
4. శ్రీమతి దేవినేని అపర్ణ
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
13. శ్రీమతి కొత్త రమాదేవి
14. శ్రీ చెన్నుపాటి గాంధీ
15. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
16. శ్రీ కావటి దామోదర రావు
17. శ్రీ మద్దా శివ శంకర్
18. శ్రీమతి చోడిశెట్టి సుజాత
19. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
20. శ్రీమతి వీరమాచనేని లలిత
21. శ్రీమతి కోసూరు శైలజ
22. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
23. శ్రీ పల్లెం రవికుమార్
24. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
25. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
26. శ్రీ గుండారపు హరిబాబు
27. శ్రీ షేక్ హబీబుల్లా
28. శ్రీ యేదుపాటి రామయ్యా
29. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
30. శ్రీమతి గుర్రం కనకదుర్గ
31. శ్రీమతి నాగోతి నాగమణి
32. శ్రీమతి కొరికాని అనురాధ
33. శ్రీ వెణుతురుమిల్లి హరనాధస్వామి
34. శ్రీమతి సుకాశి సరిత
35. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
36. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
37. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
38. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
39. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారి
40. శ్రీ షేక్ ఆసిఫ్
41. శ్రీమతి పైడిమాల సుభాషిణి
42. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
43. శ్రీమతి కొండపల్లి అనసూయ
44. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
45. శ్రీ ఆత్కూరి రవికుమార్
46. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
47. శ్రీ గండూరి మహేష్
48. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
49. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
50. శ్రీ బుల్లా విజయ కుమార్
51. శ్రీమతి కోటిబోయిన దుర్గాభవాని
52. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
53. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
54. శ్రీమతి పిరియా జగదాంబ
55. శ్రీమతి బుగతా ఉమామహేశ్వరి
56. శ్రీ నందెపు జగదీష్
57. శ్రీమతి పైడి తులసి
58. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

**ఎక్స్-అఫిషియో సభ్యులు :**

1. శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు,
   విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు
   మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు.
2. శ్రీ మల్లాది విష్ణువర్థన్,
   విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు.

**కో- ఆప్టెడ్ సభ్యులు :**

1. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
4. శ్రీ కోలపల్లి గణేష్
5. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానములు**:

1) శ్రీ తాజ్‌నోత్ దాసు, మాజీ కార్పోరేటరు గారు 1981 నుండి 1992, 1995 నుండి 2010 వరకు 4 పర్యాయములు కార్పోరేటరుగా నగరపాలక సంస్థకు వారు సేవలనందించి, ది.06-04-2019న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి

కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

2) శ్రీమతి గండు సావిత్రమ్మ, మాజీ కార్పోరేటరు గారు 1995 నుండి 2000 వరకు నగరపాలక సంస్థకు వారి సేవలనందించి, ది.29-04-2019న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

3) శ్రీతిరుమారెడ్డి సుబ్బారెడ్డి, అప్పటి 7వ డివిజను మాజీ కార్పోరేటరు గారు 1981 నుండి 1985 వరకు నగరపాలక సంస్థకు వారి సేవలనందించి, ది.12-06-2019న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 1/1 | ధృవీకరించడమైనది. |
| 2/2 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/3 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 4/4 | ఆమోదించడమైనది. |
| 5/5 | రికార్డు చేయడమైనది. |
| 6/6 | రికార్డు చేస్తూ ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 7/7 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 8/8 | వాయిదా వేయడమైనది. |
| 9/9 | ఆమోదిస్తూ కోర్టుకు వెళ్లిన వారిని నగరపాలక సంస్థ గుర్తించి, నష్ట పరిహారము తీసుకొనుటకు ముందుకు వచ్చిన వారికి పరిహారము చెల్లించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 10/10 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 11/11 | ఆమోదించడమైనది. |
| 12/12 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 13/13 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 14/14 | ఆమోదించడమైనది. |
| 15/15 | ప్రభుత్వ అనుమతికి లోబడి ఆమోదించడమైనది. |
| 16/16 | ఆమోదించడమైనది. |
| 17/17 | ఆమోదించడమైనది. |
| 18/18 మరియు 100/100 | ప్రోటోకాల్ ప్రకారము ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 19/19 | ఆమోదించడమైనది. |
| 20/20 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 21/21 మరియు 35/35 | ఈ అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 22/22 | ఆమోదించడమైనది. |
| 23/23 | ఆమోదించడమైనది. |
| 24/24 | ఆమోదించడమైనది. |
| 25/25 | ఆమోదిస్తూ తక్షణమే సంబంధిత అధికారులు కుట్టు మిషన్లు పంపిణీ చేయవలసినదిగా కోరడమైనది. |
| 26/26 | ఆమోదించడమైనది. |
| 27/27 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 28/28 | ఆమోదించడమైనది. |
| 29/29 | ఆమోదించడమైనది. |
| 30/30 | ఆమోదించడమైనది. |
| 31/31 | ఆమోదించడమైనది. |
| 32/32 | ఆమోదించడమైనది. |
| 33/33 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 34/34 | ఆమోదించడమైనది. |
| 36/36 | ఆమోదించడమైనది. |
| 37/37 | ఆమోదించడమైనది. |
| 38/38 | ఆమోదించడమైనది. |
| 39/39 | ఆమోదించడమైనది. |
| 40/40 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది.<br>ఈ అంశముపై 36వ వార్డు కార్పోరేటరు శ్రీమతి బీజాన్‌బి గారు నిరసనను వ్యక్తం చేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 41/41 | ఆమోదించడమైనది. |
| 42/42 | ఆమోదించడమైనది. |
| 43/43 | ఆమోదించడమైనది. |
| 44/44 | ఆమోదించడమైనది. |
| 45/45 | ఆమోదించడమైనది. |
| 46/46 | ఆమోదించడమైనది. |
| 47/47 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 48/48 | ఆమోదించడమైనది. |
| 49/49 | ఆమోదిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. |
| 50/50 | ఆమోదించడమైనది. |
| 51/51 | జి.ఓ. ప్రకారము చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 52/52 | ఆమోదించడమైనది. |
| 53/53 | ఆమోదించడమైనది. |
| 54/54 | ఆమోదించడమైనది. |
| 55/55 | ఆమోదించడమైనది. |
| 56/56 | ఆమోదించడమైనది. |
| 57/57 | ఆమోదించడమైనది. |
| 58/58 మరియు 59/59 | ఇల్లు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 60/60 | ఆమోదించడమైనది. |
| 61/61 | ఆమోదించడమైనది. |
| 62/62 | ఆమోదించడమైనది. |
| 63/63 | ఆమోదించడమైనది. |
| 64/64 | ఆమోదించడమైనది. |
| 65/65 | ఆమోదించడమైనది. |
| 66/66 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 67/67 | ప్రజా ఉపయోగము, ట్రాఫిక్ దృష్ట్యా కన్వేయన్స్ డీడ్ రద్దు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ రోడ్డు కార్నర్ డెవలప్ చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 68/68 | ఆమోదించడమైనది. |
| 69/69 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది. |
| 70/70 | ఆమోదించడమైనది. |
| 71/71 | జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 72/72 | ఆమోదించడమైనది. |
| 73/73 | ఈ అసెస్‌మెంటు నెం.1073129074తోపాటు రన్నింగ్‌లో లేని మొత్తము అసెస్‌మెంట్లను తొలగించుటకు తీర్మానించడమైనది. |
| 74/74 | ఆమోదించడమైనది. |
| 75/75 | ఆమోదించడమైనది. |
| 76/76 | ఆమోదించడమైనది. |
| 77/77 | ఆమోదించడమైనది. |
| 78/78 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ మరియు సి.పి.ఐ. (ఎం.) కార్పోరేటర్ గారు ఈ క్రింది డిసెంట్ నోటును యిచ్చియున్నారు:<br>అమృత్ పథకం ప్రాజెక్టు మొదటి దశలో మంచినీటి సరఫరా పథకంను విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా అమలు జరుపుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులతోపాటు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.42.63 కోట్లు + సాధారణ నిధుల నుండి రూ.14.61 కోట్లు మొత్తం సుమారు రూ.57.24 కోట్లు ఖర్చు చేయుట నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల రీత్యా భారం కావున, ఈ అమృత్ పథకం ప్రాజెక్టు పనులను తిరస్కరించుచూ కోరడమైనది. |
| 79/79 | ఆమోదించడమైనది. |
| 80/80 | ఆమోదించడమైనది. |
| 81/81 | ఆమోదించడమైనది. |
| 82/82 | సదరు రోడ్డుకు పెట్టిన "ఇస్మాయిల్ వీధి" ని రద్దుచేస్తూ గతములో ఉన్న కమాల్ వీధిగా కొనసాగించుటకు తీర్మానించడమైనది. |
| 83/83 | ఆమోదించడమైనది. |
| 84/84 | ఆమోదించడమైనది. |
| 85/85 | ఆమోదించడమైనది. |
| 86/86 | అగ్రిమెంటు ప్రకారము కాల పరిమితిలోపు పనులను పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 87/87 | ఆమోదించడమైనది. |
| 88/88 | ఆమోదించడమైనది. |
| 89/89 | ఆమోదించడమైనది. |
| 90/90 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 91/91 | 010 పద్దు క్రింద జీతాలు చెల్లించుటకు ఉత్తర్వులు మంజూరు చేసినందులకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించడమైనది. |
| 92/92 | ఆమోదించడమైనది. |
| 93/93 | ఆమోదించడమైనది. |
| 94/94 | ఆమోదించడమైనది. |
| 95/95 | సదరు ప్రతిపాదనలో పంపింగ్ స్టేషనుకు కావలసిన స్థలమును మినహాయించి, మిగిలిన పార్కు స్థలమును నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారము అభివృద్ధి చేయుటకు ఆమోదించడమైనది. |
| 96/96 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది. |
| 97/97 | ఆమోదించడమైనది. |
| 98/98 | ప్రాధాన్యతా క్రమములో పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 99/99 | టెండరు దశలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 101/101 | ఆమోదించడమైనది. |
| 102/102 | రూ.12,000/-ల నుండి రూ.18,000/-లకు పెంచిన జి.ఓ. రానందున రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరడమైనది. |
| 103/103 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది. |
| 104/104 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది. |
| 105/105 మరియు 106/106 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది. |
| 107/107 | ఆమోదించడమైనది. |
| 108/108 | ఆమోదించడమైనది. |
| 109/109 | ఆమోదించడమైనది. |
| 110/110 | ఆమోదించడమైనది. |
| 111/111 | ఆఫీసు రిమార్కులు కోరటమైనది. |
| 112/112 | ఆమోదించడమైనది. |
| 113/113 | గ్రౌండు ఫ్లోరునకు మాజీ ఎం.ఎల్.సి. ఆంగ్లో ఇండియన్ పేరు ఉన్నది. మొదటి అంతస్తునకు దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి పేరు పెడుతూ ఆమోదించడమైనది. |
| 114/114 | ఆమోదించడమైనది. |
| 115/115 | ఆమోదించడమైనది. |
| 116/116 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 117/117 | ఆమోదించడమైనది. |
| 118/118 | గైరు హాజరు అయిన వారి విషయములో నిబంధనల ప్రకారము చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 119/119 | ఆమోదించడమైనది. |
| 120/120 | ఆమోదించడమైనది. |
| 121/121 | రద్దు చేయటమైనది. |
| 122/122 | ఆమోదించడమైనది. |
| 123/123 | ఆమోదించడమైనది. |
| 124/124 | ఆమోదించడమైనది. |
| 125/125 | ఆమోదించడమైనది. |
| 126/126 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 127/127 | ఆమోదించడమైనది. |
| 128/128 | ఆమోదించడమైనది. |
| 129/129 | ఆమోదించడమైనది. |
| 130/130 | ఆమోదించడమైనది. |
| 131/131 | ఆమోదించడమైనది. |
| 132/132 | గుర్రం కనకదుర్గ నగర్‌గా పేరు పెట్టుటకు తీర్మానించడమైనది. |
| 133/133 | ఆమోదించడమైనది. |
| 134/134 | ఆమోదించడమైనది. |
| 135/135 | ఆమోదించడమైనది. |
| 136/136 | ఆమోదించడమైనది. |
| 137/137 | ఆమోదించడమైనది. |
| 138/138 | ఆమోదించడమైనది. |
| 139/139 | ఆమోదించడమైనది. |
| 140/140 | ఆమోదించడమైనది. |
| 141/141 | ఆమోదించడమైనది. |
| 142/142 | ఆమోదించడమైనది. |
| 143/143 | ఆమోదించడమైనది. |
| 144/144 | ఆమోదించడమైనది. |
| 145/145 | ఆమోదించడమైనది. |
| 146/146 | ఆమోదించడమైనది. |
| 147/147 | ఆమోదించడమైనది. |
| 148/148 | ఆమోదించడమైనది. |
| 149/149 | ఆమోదించడమైనది. |
| 150/150 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.5.45 ని.లకు సమావేశము ముగిసినది.**

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.